నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
4 ఫిబ్రవరి
2026

# బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మీ ఇండ్లను కూడా కబ్జా చేస్తారు జాగ్రత్త

**కమీషన్లు దండుకుని కేంద్ర నిధులను కూడా డైవర్ట్ చేశారు**

**వాళ్లను గెలిపిస్తే. నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలి**

**6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయండ**

**కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేసి దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్ లో భూకబ్జాలు చేసి ప్రజలను అరిగోస పెట్టిన 46 మంది బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే . మీ ఇండ్లను కూడా కబ్జా చేసి పుస్తెల తాడును కూడా దోచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, నన్ను కోసినా డబ్బులు రావని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
మంగళవారం రోజున కోతిరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావుతోపాటు 9, 39, 40 డివిజన్ల అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ హాజరయ్యారు. ఈ మూడు డివిజన్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తీసుకొచ్చిన. నేను ఏం అభివృద్ధి చేశాను? ఏయే పనులు చేశానో ఆ వివరాలతో బుక్ లెట్ కొట్టించి ఇంటింటికీ పంపుతున్నా. ఈ బుక్ లో ఉన్న వివరాలు తప్పయితే నాపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ చేస్తున్నా. బీఆర్ఎస్, కాంగ్రెస్ నిజంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తే ఎందుకు ఆ వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు? కోతి రాంపూర్ నుంచి కట్టరాంపూర్ వరకు రోడ్డు నిర్మాణం గిద్ద పేరిమళ టెంపుల్ వరకు పూర్తయింది. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే ఆగిపోయినయ్. 39వ డివిజన్లో చాలా సిసి రోడ్ల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినం. కానీ ఈ ప్రభుత్వము వాటికి నిధులు ఇవ్వకుండా డైవర్ట్ చేస్తుంది. మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్ లో బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా ఈ పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం.డంపింగ్ యార్డ్ దుస్థితికి మొదటి దోషి బీఆర్ఎస్సే. డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తొలగించాలని మీ తరఫున కొట్లాడినం. ఆనాటి సీఎంకు కూడా లేఖలు రాసిన. కానీ పట్టించుకోలే. మీరు నన్ను రెండోసారి గెలిపించినంక కేంద్ర పట్టాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని కరీంనగర్ తీసుకొచ్చి వచ్చినం. 50 కోట్ల నిధులు వచ్చినయ్. స్మార్ట్ సిటీలో అక్కడ ఉన్న చెత్తను అప్పటికప్పుడు బయోమైనింగ్ చేసినందుకు 18 కోట్లు కూడా కేంద్ర నిధులు రడీగా ఉన్నయ్. టెండర్ పని కూడా పూర్తయింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా కావాలని జాప్యం చేస్తుంది. నాడు బిఆర్ఎస్, ఈనాడు కాంగ్రెస్ ఇద్దరూ ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాత్రి అయిందంటే మీకు అక్కడి నుంచి వచ్చే పొగ వల్ల ఎంత కాలుష్యం ఇబ్బంది ఉందో, దుర్వాసనతో ఎంతగా అల్లాడుతున్నారో నాకు తెలుసు. మీకు మాట ఇస్తున్నా .మీరు ఆశీర్వదించి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బిజెపికి అప్పగించిన వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి మీ ప్రాణాలను, మీ ఆరోగ్యాలను కాపాడుకుంటా అన్నారు.

# ఘనంగా భౌరంపేట్ మల్లన్న జాతర

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి03(నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో జరుగుతున్న మల్లన్న జాతర లో రెండవ రోజు జరిగిన ఉత్సవాలకు బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ సంప్రదాయాలు, జాతరలు ప్రజలను ఏకతాటిపై నిలిపే శక్తిగా పనిచేస్తాయని పేర్కొన్నారు. మల్లన్న స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వి . సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింత మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేస్తాం

**గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి..**

**అభ్యర్థులకు దిశా-నిర్దేశం చేసిన ప్రణవ్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను కొనసాగించామనీ దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి,వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ సీ సీ పైపు లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 (నినాదం) :** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని దీనదయాళ్ నగర్ లో రోడ్డు నంబర్ 5 వద్ద ఉన్న పాత ఆర్ ఆర్ డ్రైన్ శిథిలా అవస్థకు చేరడంతో జరుగుతున్న కొత్త ఆర్సీసీ పైపులైన్ పనులను మంగళవారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, ఇంజనీరింగ్ ఏఈ నవీన్, సూపర్వైజర్ సాగర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబెర్ ఓం ప్రకాష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రతిభకు వేదికగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలోని కాకతీయ బ్రిలియంట్ హైస్కూల్ ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. గ్రామ స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ పోటీలు విద్యార్థుల్లో మంచి స్పందనను,పొందుతున్నాయి. మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ హాజరై మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల,సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి అనురాధ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు ఎదుగుతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాకతీయ బ్రిలియంట్ హైస్కూల్ డైరెక్టర్ రామారావు, హెడ్‌మాస్టర్ గాదె రణధీర్ రెడ్డి, పీ.ఈ.టీలు రవీందర్, దేవి లాల్, రుద్రగూడెం గ్రామ సర్పంచ్, మంద సుజాత రాజిరెడ్డి పంచాయతీ ,సెక్రటరీలు లక్ష్మి, సుధాకర్‌తో పాటు ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

# మద్ది మేడారం సమ్మక్క-సరళమ్మ ఆలయ ప్రసాదం తహసీల్దార్‌కు అందజేత



**నల్లబెల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారులో మద్ది మేడారం ప్రధాన ఆలయంలో దురిశెట్టి నాగరాజు మద్ది మేడారం సమ్మక్క--సరళమ్మ దేవాలయానికి చెందిన ప్రసాదం (బంగారం)ను తహసీల్దార్ ముప్పు కృష్ణకు, రెవెన్యూ శాఖ సిబ్బందికి ఆలయ నిర్వాహకులు ఘనంగా అందజేశారు.
సమ్మక్క--సరళమ్మల దీవెనలతో మండల ప్రజలకు శాంతి, సుభిక్షం, సంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రసాదాన్ని అందించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మద్ది మేడారం ఆలయం ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ, సమ్మక్క--సరళమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని తెలిపారు. ఆలయాల ద్వారా భక్తి విశ్వాసాలు, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు సిఎం కప్ క్రీడలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 3, (నినాదం):** నేటి నుండి చీఫ్ మినిస్టర్ కప్ 2025-26సంవత్సరం కు గాను మండల స్థాయి క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఎంపిడిఓ రవీంద్రనాథ్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం ఉదయం 9గంటలకు ప్రారంభించ బడుతాయని మధ్యాహ్నం 3గంటలకు గెలుపొందిన క్రీడాకారులు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ రవీంద్రనాథ్ కోరారు.

# కోకాపేటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదు.. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక**




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3 (నినాదం):** గండిపేట మండల పరిధిలోని కోకాపేటలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు మంగళవారం నేలమట్టం చేశారు. సర్వే నంబర్ 147లోని ప్రభుత్వ భూమిలో సుమారు 320 గజాల స్థలాన్ని కబ్జా చేసి, నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్‌ను నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. ఫోర్జరీ సంతకాలతో మోసం ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి కబ్జాదారులు ఏకంగా జిల్లా కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసి అనుమతులు పొందినట్లు గతంలోనే వెలుగులోకి వచ్చింది. ఈ ఫోర్జరీ వ్యవహారంపై ఇప్పటికే నిందితులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ భూమిని కాపాడాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కూల్చివేత చర్యలు చేపట్టారు. గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో, పోలీసుల భారీ బందోబస్తు నడుమ రెవెన్యూ సిబ్బంది జేసీబీలతో అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా వదిలేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: డిప్యూటీ తహసీల్దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సురేష్, సుజిత్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీ ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాలనీలో శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సిద్ధునోల సంజీవ్ రెడ్డి, వన్నీరు గణేష్, మైసిగారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు!



**ఏదులాపురంలో 'హస్తం' దూకుడు..**

**ఇంటింటికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3(నినాదం ) :** ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి శ్రేణులు సుడిగాలి పర్య టనలతో దూసుకుపోతున్నాయి. మంగళవారం సాయంత్రం 18, 19 వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమం రాజకీయ వేడిని రాజేసింది. పొంగులేటి ప్రసాద్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిం చింది. 18వ వార్డు అభ్యర్థిని పందూరి అరుణ, 19వ వార్డు అభ్యర్థిని మాలాది శిరీష గెలు పును ఆకాంక్షిస్తూ బారుగూడెం, గొల్లగూడెం ప్రాంతాల్లో ప్రసాద్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గడప గడపకూ వెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండేళ్లలోనే పేదలకు అండగా నిలిచే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, అదే స్ఫూర్తితో మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చా రు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణ ప్రగతి మరింత వేగవంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.ప్రచారంలో భాగంగా యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచా ర జోరు చూస్తుంటే ఏదులాపు రంలో హస్తం జెండా ఎగరడం ఖాయమని పార్టీ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీశ్, పాండు, ఆరెంపుల సర్పంచ్ బండి సతీష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**పోలీసుల ఫ్లాగ్ మార్చ్ లో సిఐ శ్రీధర్ రెడ్డి**

**కొడంగల్, ఫిబ్రవరి 03(నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా పోలీసు లకు సహకరించాలని కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.ఎన్నికల దృష్ట్యా కొడంగల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు.ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, సర్కిల్ పోలీస్ సిబ్బంది,ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బుధవారం, తెలంగాణ
04 ఫిబ్రవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం):** ప్రస్తుతం జరుగుతున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో 33 వార్డులు, పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని ఆయన అన్నారు. ప్రజలు ప్రతిపక్షాలు నమ్మే పరిస్థితిలో లేరని, గత పదేండ్ల కాలంలో కేవలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాంలు పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి తీరుతామని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీయే కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాంలు పంపిణి చేశారు.

## లయన్స్ క్లబ్ రీజనల్ సమావేశం




**అల్వాల్, ఫిబ్రవరి 3 ( నినాదం):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆల్వాల్ ఆధ్వర్యంలో రీజియన్ –2 సమ్మేళనం రీజినల్ చైర్ పర్సన్ లయన్ పి. సత్య నారాయణ రావు అధ్యక్షతన ఆదివారం లయన్స్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సాయిరాంరాజు, వక్తలుగా ప్రముఖ యూరోలాజిస్ట్ డాక్టర్ సి. మల్లికార్జున మరియు 9వ నిజాం అసఫ్ జాహి డైనస్టీ అయిన నవాబ్ రౌనాక్ యార్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ పి. సత్య నారాయణ రావు, రీజియన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ సమావేశం లో రీజియన్ లో ఉన్న 13 క్లబ్స్ ఇప్పటి వరకు వారు నిర్వహించిన సేవాకార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్ జోహార్, లయన్ జయంతి, లయన్ రూప, లయన్ కిష్టయ్య మరియు వివిధ క్లబ్స్ కు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నల్ల గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి వారి ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు స్వామి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి మాట్లాడుతూ.. "శివభక్తులందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం. ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యం. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ధర్మం నిలబడుతుంది, సమాజంలో ఐక్యత పెరుగుతుంది. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, యాదిలాల్ ,రాజు, చంద్రమోహన్ రెడ్డి , స్థానిక నాయకులు, శివభక్తులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 3 (నినాదం) :** ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని సూచించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి దారిని గెలిచేందుకు కాంగ్రెస్ కుట్రలు...

- 11వ వార్డులో నిర్బంధంగా ఆరు నామినేషన్ల ఉపసంహరణ..
- తిరిగి నామినేషన్ల ప్రక్రియ జరపాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్



**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం):** కోదాడ మున్సిపాలిటీ నామినేషన్ల ప్రక్రియలో కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిలింగ్ దౌర్జన్యంతో టీఆర్ఎస్ అభ్యర్థులపై వత్తిడి తెచ్చి బలవంతంగా ఉపసంహరింప చేశారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు మంగళవారం తమ నిరసన తెలుపుతూ కోదాడ ప్రధాన రహదారిపై నెలకొన్న గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం.. కాంగ్రెస్ దౌర్జన్య నశించాలి అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మునిసిపల్ ఎన్నికల్లో దొడ్డిదారిని గెలిచేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు.. 11 వార్డులో తమ అభ్యర్థి గీతా ప్రసాదును బ్లాక్మెయిలింగ్ చేసి ఒత్తిడితో ఉప సంహరింప చేశారని మండిపడ్డారు.. నేరుగా టిఆర్ఎస్ తో ఎన్నికల బరిలో నిలిచే సత్తా లేక పోలీసులను అధికారులు అడ్డం పెట్టుకొని ఈ దాష్టీకానికి ఓడి కట్టారు అన్నారు.. నిబద్ధతగా విధులు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం కూడా చేష్టలు డిగి చూస్తుందన్నారు.. ఇప్పటికే తాము ఈ అంశంపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలను వాయిదా వేసి నిష్పక్షపాతంగా తిరిగి జరపాలని ఆయన డిమాండ్ చేశారు.. మంత్రి ఉత్తమ దంపతులు అక్రమంగా డబ్బు సంచులతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు దిగజారి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు... కాంగ్రెస్ దౌర్జన్యాలను చూస్తూ ఊరుకోమని తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.. 11 వార్డులో తమ అభ్యర్థిని బెదిరించడం వల్లే భయభ్రాంతులకు గురై నామినేషన్ను ఉపసరించుకున్నారన్నారు. అందుకు నిరసన తెలుపుతూ తమ వార్డును ఏకగ్రీవం చేయొద్దని అంబేద్కర్ ఆకాంక్షల కనుగుణంగా ఎన్నికల ప్రక్రియ జరపాలని ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తూ ఆందోళన చేశారని పేర్కొన్నారు ఈనెల 11న ఎన్నిక ప్రక్రియ కూడా సక్రమంగా జరుగుతుందని నమ్మకం లేదని వెంటనే ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని తిరిగి నామినేషన్ల ప్రక్రియ జరపాలని ఆయన ఎన్నికల సంఘాన్ని కోరారు ఈ ధర్నాలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ నాయకులు భూపాల్ రెడ్డి తుమ్మలపల్లి భాస్కర్ కర్ల సుందర్ బాబు చీమ శ్రీనివాస్ మేదర్ లలితా భాగ్యమ్మ అబ్బు గట్ల కోటేశ్వరరావు నాగేశ్వరరావు వందలాదిమంది బిఆర్ శ్రేణులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం





- పాల్గొన్న బ్రహ్మచారి శ్రీ విద్యా శంకర ఆనంద స్వామి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 (నినాదం):** వాసవి ఇంటర్నేషనల్ పరివార్ మహిళా విభాగ్ తెలంగాణ రాష్ట్ర శాఖ సమక్షంలో ఫిబ్రవరి 22వ తేదీ ఆదివారం సికింద్రాబాద్లోని పర్యట గ్రౌండ్ లో 1,51,116 మంది తో జరిగే వనిత శంఖారావం, మణిద్వీప వర్ణన, భగవద్గీత (40 శ్లోకాలు) శివ సహస్రనామ పారాయణములు, హనుమాన్ చాలీసా కార్యక్రమమును జయప్రదం చేయాలని బ్రహ్మచారి శ్రీ విద్యాశంకర ఆనంద స్వామి భక్తులను కోరారు. మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్ మెట్ లోని మాధవ్ కిర్తి ఉ గీత బోధి నిలయం లో మంగళవారం దుబకుంట జయంతి అశోక్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం ను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బ్రహ్మచారి శ్రీ విద్యా శంకర ఆనంద స్వామీ (శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ చరణ కమల సంజాతులు పాల్గొని మాట్లాడుతూ మన హిందూ ధర్మాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపించిన మహిళా శిరోమణులకు పురస్కారాలు, ధర్మ శిరోమణి అవార్డ్స్ ను అందజేయడం జరుగుతుందని, శ్రీశ్రీశ్రీ విశ్వమాత వాసవి సాక్షాత్కారం నృత్య కళా ప్రదర్శన జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది

- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి



**సిద్దిపేట ఫిబ్రవరి 03 (నినాదం):** రాష్ట్రంలోని ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని సిద్దిపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఎల్లు రవీందర్ రెడ్డి లు అన్నారు. పరిధి 14 వార్డులో బీ ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల బాకి కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో దివ్యాంగుల, వృద్ధులు, వితంతు పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా.. ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సూచనలతో కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కంటెం రాజు, నర్సింలు,ప్రభాకర్ రెడ్డి ,పత్రి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల లో చిన్న పిల్లలతో ప్రచారం చేస్తే అభ్యర్థిని రద్దు చేయాలి

**సిద్దిపేట ఫిబ్రవరి 03(నినాదం ):** బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కొంతమంది నిలబడ్డ అభ్యర్థులు నామినేషన్ల పర్వంలో ఉత్సాహంతో చిన్నపిల్లలతో ర్యాలీ పాల్గొనే విధంగా చేశారని మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర కమిటీ దృష్టికి వచ్చిందని దీనిని పూర్తిగా తప్పు పడుతున్నట్టు ఆయన తెలిపారు బాలల హక్కుల చట్టాన్ని ఉల్లగించే విధంగా అభ్యర్థులు ఇలా చేయడం చాలా బాధాకరం విషయమని పిల్లల హక్కులను ఉల్లంఘించే విధంగా ఉందని ఆయన అన్నారు కొద్ది రోజుల్లో ప్రచారం ప్రారంభం అవుతుంది కాబట్టి పిల్లలచే ప్రచారంలో పాల్గొన్నట్లయితే అభ్యర్థిపై ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కోరుతున్నట్టు ఆయన తెలిపారు చిన్నారి పిల్లలతో ఎవరైనా ప్రచారం చేపిస్తే ఆయా జిల్లా కమిటీలు వారి యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని ఫోటో వీడియో ఆధారంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు బాలల హక్కుల ఉల్లంఘిస్తే తొలి ఫ్రీ నెంబర్ 1098 సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల కోసం బాల కార్మిక నిర్మూలన కోసం బాల్య వివాహాలు నిర్మూలన కోసం నిరంతరంగా మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## సభ్యులను అభినందించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**దుబ్బాక, ఫిబ్రవరి03 (నినాదం) :** ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానితులుగా హాజరై వచ్చిన ఎస్ హెచ్ జి సభ్యురాలు లక్పతి దీదీ కుర్ర రేణుక ని జిల్లా కలెక్టర్ హైమావతి శాలువాతో సత్కరించి మెమొనందించారు. కలెక్టర్ ఎంటర్ప్రైస్ వివరాలను తెలుసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని మరింత లాభాలను అర్జించి పేదరికం నుండి బయటపడాలని ఆదేశించారు. అదేవిధంగా ఇతర సంఘ సభ్యులకు మార్గదర్శక నిలవాలని తెలిపారు. వెదురు కర్రలను ఉపయోగించి నూతన పద్ధతులతో గిఫ్ట్స్ తయారు చేయడం, సోఫా సెట్లు తయారు చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టి మరింత లాభాలను అర్జించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, అధ్యక్షురాలు గౌరవ కలెక్టర్ మేడం తో పాటుగా గౌ. డిఆర్డిఓ సార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ జగదీశ్వర్య, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్ ఏపీఎంఐబి డాకయ్య , మండల ఏపీఎం లక్ష్మీ నరసమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, నవనిత, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ అభివృద్ధిలో రసాయన శాస్త్రం కీలకం

### సీనియర్ శాస్త్రవేత్త మల్లయ్య



**సిద్దిపేట ఫిబ్రవరి 03 (నినాదం):** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లోని రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "రసాయన శాస్త్రంలో కెరీర్ అభివృద్ధి" అంశంపై నిర్వహించిన ప్రేరణాత్మక ఉపన్యాసం విద్యార్థులకు దిశానిర్దేశం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైనా లోని మోటిఫ్ బయోటెక్ ఫార్మా కంపెనీలో సీనియర్ శాస్త్రవేత్త గా పనిచేస్తున్న డాక్టర్ బుచ్చ మల్లయ్య మాట్లాడుతూ, రసాయన శాస్త్రం విస్తృత అవకాశాలతో కూడిన విభాగమని, సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, పరిశోధన దృక్పథం ఉంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. ఆధునిక పరిశ్రమలు, ఔషధ రంగం, పరిశోధనా సంస్థలు, బోధనా వృత్తి, పోటీ పరీక్షలు వంటి అనేక మార్గాలు రసాయన శాస్త్ర విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్, ల్యాబ్ అనుభవం, కొత్త సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. మధుసూదన్ మాట్లాడుతూ ప్రేరణాత్మక ఉపన్యాసాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి కెరీర్పై స్పష్టతనిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డా.జి.రవి, డా. పి.సుమలత, డా.కే.భాస్కర్, డా జి శ్రీనివాస్, శ్రీ ఆంజనేయులు, డా. వి.మనోహర్, డా వి.బాలకిషన్, డా.కే.రవి, రుక్సార్ శ్రీకాంత్, భాగ్య కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జానో జాగో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ రహీం

### సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా మొహమ్మద్ యూసూఫ్

**సిద్దిపేట ఫిబ్రవరి 03 (నినాదం):** జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ రహీం, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా మొహమ్మద్ యూసూఫ్ నియమితులయ్యారు. ఈ మేరకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్, జాతీయ ఉపాధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమానీ చేతుల మీదగా మొహమ్మద్ అబ్దుల్ రహీం, మొహమ్మద్ యూసూఫ్ నియామక పత్రాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్ అహ్మద్, మొహమ్మద్ హుస్సేన్, మౌలానా తంజీలూర్ రహమాన్ నోమానీ మాట్లాడుతూ మత రాజకీయాలు మాకొద్దు అభివృద్ధి ఫలాలు మాకు కావాలి అన్న నినాదంతో ముస్లింల రాజకీయ, ఆర్థిక, సామాజిక పురోగతికి ప్రతి ఒక్క జానో జాగో సంఘం నేత, కార్యకర్త పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి ముస్లిం గడపకు జానో జానో సంఘం తీసుకెళ్లి తమ వారిని చైతన్యం చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర మైనార్టీ వర్గాలతో కలసి బడుగు రాజ్యాధికారం సాధన కోసం పనిచేయాల్సివుందని వారు పేర్కొన్నారు. మొహమ్మద్ అబ్దుల్ రహీ, మొహమ్మద్ యూసూఫ్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన ఈ పదవిని తాము ఓ బాధ్యతగా భావిస్తున్నామని, ముస్లిం సమాజాన్ని చైతన్యం చేసి ఇతర బడుగు, బలహీన వర్గాలతో మమేకమై బడుగుల రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జానో జాగో సంఘం నేతలు మొహమ్మద్ ఖాసీ, మొహమ్మద్ సుభాన్ అలీ నేతలు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 4 ఫిబ్రవరి 2026


# మున్సిపల్ ఎన్నికల్లో జమా ఖర్చులపై నిఘా

### -ప్రతిపైసనూ లెక్కించనున్న అధికారులు



**నిజామాబాద్, ఫిబ్రవరి 3(నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళ వారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్దులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు వి ఖర్చులో చూపించారా?, సోషల్ విడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ప్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ప్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ విడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక కూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏవి ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

## ఘోర రోడ్డు ప్రమాదం..

# ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి





**మల్లాపూర్, ఫిబ్రవరి 03 (నినాదం) :** ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మహిళలు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం మొగలిపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ తోటలో పసుపు రిక్కడానికి వెల్లి పనులు ముగించుకొని స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టది. ట్రాక్టర్ లో కూర్చున్న వారిపై ట్రాకర్ పడటంతో 4 గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మంగలారావు లలిత (45),పెద్దిరెడ్డి గంగు (50),సంపంగి సాయమ్మ (35),రొడ్డ వైష్ణవి (15). ప్రమాద సమాచారం అందుకున్న స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ట్రాక్టర్ లో సుమారు 12 మంది ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### -మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థులైన 1. ఏ సూర్య ప్రకాష్ రావు, 2. వి సువర్ణ,3. కే రామ నాయక్, 4. వి సుశీల,5. టి సిరియాల,6. కే పద్మ,7. ఎన్ ఇందు,8. కే భాగ్యలక్ష్మి,9. కే శిరీష,10. తహేర్ అలీ,11. సి రవి,12. కే రవీందర్ రెడ్డి,13. జే రామస్వామి,14. బి మంజుల,15. టీ సౌజన్య,16. వై రాధిక,17. అబిద్ ఖాన్,18. షహీన్ సుల్తానా,19. షాహెద్,20. వై మంజుల,21. జి శివశంకర్, 22. వివేకానంద లకు బీఫారమ్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వం హాయంలో కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయన్నారు.ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు రాచోటీ శ్రీశైలం, ఎడమ సత్యం, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి నగర్


# ఫేస్‌టులో రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు

### -పరిస్థితులను పరిశీలించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ టు లో డ్రైనేజీ పొంగి రోడ్లపై పాడుతుంది. రోడ్లపై పాడుతున్న మురుగునీటి పరిస్థితిని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులకు రోడ్లపై డ్రైనేజీ పొంగి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న పరిస్థితులను వివరించారు. రోడ్లపై మురుగునీరు పారకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు కార్పొరేటర్ రావుల శేషగిరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్కోజి మురలీకృష్ణ, పల్లపు, శ్రీను ,మహేష్, రావి నారాయణరెడ్డి నగర్ బస్తీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హజ్రత్ దావుద్ షా వలీ దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** మండలంలోని వింజమూరు గ్రామంలో నిర్వహించిన హజ్రత్ దావుద్ షా - వలీ దర్గా ఉర్సు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ యాచారపు యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వింజమూరు ప్రీమియర్ లీగ్ సీజన్ - 2 డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా అధికార పార్టీ ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ సరస్వతి శత్రుగ్న రాజు, తక్కలపల్లి సర్పంచ్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్‌కు మద్దతు



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం) :** వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు పట్టణ కార్యదర్శి జే.రమేష్ చెప్పారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్ తో సిపిఐ జరిపిన చర్చలు సఫలమయ్యాయని, 33 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో 19, 21 వార్డులను సిపిఐ కి కేటాయించాలని జిల్లా కార్యదర్శి విజయరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతిపత్రం అందించడం జరిగిందని, ఆ రెండు వార్డులకు నామినేషన్లు కూడా వేశామన్నారు.ఏఐసీసీ అబ్జర్వర్ విశ్వనా థన్, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షుడిని కలిసి పొత్తు లో భాగంగా రెండు సీట్లు కేటాయిం చాలని కోరామన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నందున వార్డులను కేటాయించలే మని, ప్రత్యామ్నాయంగా నామినేటెడ్ పోస్టులనుఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అందువల్ల వనపర్తి పట్టణంలోని అన్ని వార్డుల్లో సిపిఐ కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు నిర్ణయించిందని, పట్టణ ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నేత కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, డి.శేఖర్, జయమ్మ, వంశీ తదితరులు పాల్గొన్నారు

# భక్తరామదాసు ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్ ఆవిష్కరణ



**పాలేరు ఫిబ్రవరి 03( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలో భక్తరామదాసు ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్‌ను తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవకు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రెస్ క్లబ్ కీలకమైన వంతెనగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజాస్వామ్యంలో మీడియాకు ఉన్న బాధ్యత ఎంతో ముఖ్యమని, నిజానిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల పాత్ర సమాజ అభివృద్ధికి దోహదపడు తుందని తెలిపారు. భక్తరామదాసు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఏకతాటిపై నిలిచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లుట్ల సైదులు, కార్యదర్శి దుడ్డెల సంజయ్, ఉపాధ్యక్షులు పంబ సూర్య, సహాయ కార్యదర్శి సిహెచ్ ముక్కంటి, కోశాధికారి టి.వీరభద్రం పాల్గొన్నారు. అలాగే ప్రెస్ క్లబ్ సభ్యులు కుక్కల ఆదాం, యం.రవి, యడవల్లి సైదులు, అవిటి మధు, షేక్ సయ్యద్ ఖాసిం, యలమంచిరావు, పంబ రవి, తీగ శ్రీనివాసరావు, పంబ శ్రీనివాసరావు, గంజి బ్రహ్మం, వాసం రాజేంద్రప్రసాద్, విజయ దళపతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు



**పాలేరు ఫిబ్రవరి 03(నినాదం):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రాయిగూడెం గ్రామంలో నూతనంగా 10లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణనికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ సెక్రెటరీ హనుమంతరావు నంబూరీ రామారావు బైరు లక్ష్మీనారాయణ కాలింగి వెంకన్న బోయిన కృష్ణయ్య తీగ రామయ్య బోయిన బ్రహ్మం శీతల వెంకటేశ్వర్లు కాలింగ్ వీరబాబు మేకల మాధవి ఎన్నబోయిన నాగరాజు లక్క నాగరాజు వెన్నబోయిన నాగరాజు యేసు రత్నం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు



**మల్లాపూర్, ఫిబ్రవరి 03 (నినాదం) :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన "చదువుకో తెలంగాణ - బాగా చదవండి-మిషన్ 10వ తరగతి" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ పోతుగంటి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల విలువైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా,నియోజకవర్గ, మండల స్థాయిల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు వివిధ స్థాయిల్లో బహుమతులు అందజేయబడతాయని వివరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, వివి రావుపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జలపతి రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రతిభా పురస్కారాలు సాధించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ రాజేందర్, వెంకట్రావు పేట సర్పంచ్ వెంకటేష్, నాయకులు బిట్ల నరేష్, మినుగు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణా దారులపై కేసు నమోదు



**అశ్వాపురం,ఫిబ్రవరి 3 (నినాదం):** మంగళవారం తెల్లవారుజామున మణుగూరు నుంచి వీఎం బంజరుకు ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న ఏడు పశువులను పోలీసులు రక్షించారు. స్వాధీనం చేసుకున్న పశువులను పాల్వంచలోని గోశాలకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి హెచ్చరించారు. అక్రమ పశువుల సమాచారం ఉన్నవారు అశ్వాపురం ఎస్‌హెచ్ఓ నంబర్ 8712682093 కు తెలియజేయాలని కోరారు.

# క్రీడలతో మానసిక ధైర్యం ఏర్పడుతుంది

### -తహసిల్దార్ శ్రీనివాస్



**ధర్మారం ఫిబ్రవరి 3 (నినాదం):** మండలంలోని నంది మేడారం గురుకుల పాఠశాలలో సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ముగిశాయి ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు గెలుపొందిన వారికి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుమలత, ఎంఈఓ ప్రభాకర్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అలాగే క్రీడల ద్వారా మానసిక ధైర్యం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు బైకన కొమురయ్య, క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న సమ్మెను జయప్రదం చేయండి



**కోదాడ, ఫిబ్రవరి 3(నినాదం):** అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి గుండు సురేష్ పిలుపునిచ్చారు. సమ్మె నోటీసు ను అందజేశారు ఎంపీడీవో హరి సింగ్ కు మంగళవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం జరిగిందని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు ఏకమై సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షులు తమలపాకుల విజయ్,మండల అధ్యక్షులు డేగ హనుమంతు, నాయకులు ఇరువు సత్యనారాయణ ,కర్ష ఉపేందర్ ,కోకిల హనుమంతు ,శ్రీను ,మాదాసు ప్రసాద్ బాబు, బాలు, పద్మ ,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# సౌరబ్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల సంఘం



**అశ్వాపురం, జనవరి 3 (నినాదం ):** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశ్వాపురం తహసీల్దార్, అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మను అశ్వాపురం రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వర రావు, బండ్ల వినయ్, కొండ్రు వాణి, తులసి రజిత, పాయం స్వరూప, జీసీసీ భవాని, స్వరూప, సోడే సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# సౌరబ్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి



**అశ్వాపురం,ఫిబ్రవరి 3 (నినాదం ):** అశ్వాపురం తహసిల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మను దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, ఎస్‌కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను , బొకే మరియు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

**కల్తీ సంగతి తెలిసీ**

**మౌనంగా వైకాపా పాలకులు**

**సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు**

**కేబినేట్ వివరాలను వెల్లడించిన మంత్రులు**



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం):** కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావే శంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశ పూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. సీఎఫ్‌టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలని అన్నారు. కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే అన్నారు. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.

# తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

**అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్**

**కమిషనర్ ఆఫ్ ఎంక్వరీస్‌కు అప్పగించాలని తీర్మానం**



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం):** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్ దక్కించుకున్నారని, టెండర్ నిబంధనలను మార్చినప్పటికీ ఈఓగా ఉన్న సింఘాల్ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై పలువురు మంత్రులు ప్రశ్నలు లేవనెత్తారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నివేదికలో నెయ్యి కల్తీ జరిగిందని నివేదిక వచ్చినా పట్టించుకోకపోవడంపై చర్చించారు. అప్పటి అధికారులు బాలాజీ, సుబ్రహ్మణ్యం దానిని పక్కన పెట్టారని నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌డీడీబీ నివేదికలో యానిమల్ ఫ్యాట్ ఉందని తేలిందని, అదే విషయాన్ని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రులు తెలిపారు. సిట్ నివేదికలో కొంతమంది పేర్లు పేర్కొన్నప్పటికీ, చివరి ఫైడింగ్స్‌లో వాటిని పేర్కొనకపోవడంపై చర్చ జరిగింది. ఈ లోపాలన్నింటిపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ నివేదికను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించింది. టెండర్ పక్రియలో లోపాలపై దృష్టి సారించాలని కమిటీకి మంత్రిమండలి సూచించింది. సహకార డెయిరీలను పక్కన పెట్టేందుకు పథకం రూపొందించారని కేబినెట్ పేర్కొంది. సహకార డెయిరీలను పక్కన పెట్టడం ద్వారా బోగస్ డెయిరీలను రంగంలోకి తీసుకువచ్చారని అధికారులు వివరించారు. దీనిపైనా ఎంక్వైరీ కమిటీ దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. అడ్వకేట్ జనరల్, సీనియర్ అధికారుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర గురించి సిట్ నివేదికలో ఏమైనా పేర్కొన్నారా? అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఛార్జ్‌షీట్‌లో యానిమల్ ఫ్యాట్ ఉందని పేర్కొన్నారా? అని కూడా పవన్ అడిగారు. ఛార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో స్పష్టంగా పేర్కొన్నారని పవన్‌కు చెప్పారు అధికారులు. అసలు సూత్రధారులను వెంటనే తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. సిట్ నివేదికలో లోపాలు ఉన్నాయని, అసలు సూత్రధారులను బయటకు తీసుకురాలేకపోయిందని మంత్రులు పేర్కొన్నారు. అందువల్ల వెంటనే అసలు సూత్రధారులపై ఫోకస్ పెట్టాలని మంత్రులు చెప్పారు. ఈ విషయాలను బహిర్గతం చేసేందుకే కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించామని ముఖ్యమంత్రి తెలిపారు. నివేదిక వచ్చిన వెంటనే ఎవరిపై చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

**గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం**

**ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం):** అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు పేర్కొన్నారు. భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు.

# భారత్‌కు ఇది గొప్ప విజయం

**మంత్రి నారా లోకేష్**



**అమరావతి, (నినాదం):** భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించడంపై ఏపీ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. భారత ఎగుమతులపై ట్రంప్ ప్రభుత్వం విధించిన 25 శాతం టారిఫ్ లను 18 శాతానికి తగ్గించడం.. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధించిన గొప్పవిజయంగా పేర్కొన్నారు. మోదీ దూరదృష్టితో ఆలోచించి సాధించిన కీలక ముందడుగు అని అభివర్ణించారు. టారిఫ్ లను తగ్గించడంతో భారత్ ఎగుమతులు, తయారీ రంగానికి భారీ ఊతం లభిస్తుందని, ప్రధాన ఎగుమతులైన సముద్ర ఆహారం, ఎంఎస్ఎంఈలు మరింత లాభపడుతాయని పేర్కొన్నారు. భారత్ – అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడనుందని మంత్రి తెలిపారు. ఈ కీలక ఒప్పందంతో గొప్ప విజయాన్ని సాధించిన చర్చా బృందాలకు, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు లోకేష్ అభినందనలు తెలిపారు.

# భారత ఆర్థిక వ్యవస్థను మోడీ శక్తివంతం చేశారు

**డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్**



**అమరావతి, (నినాదం):** భారత్ అమెరికా ట్రేడ్ డీల్ లో కీలక పరిణామం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. టారిఫ్ లు 25శాతం నుండి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు అమెరికా ప్రకటిచింది. అదనపు సుంకాల తొలగింపును వైట్ హౌస్ ధృవీకరించింది. రష్యా నుండి చమురు కొనుగోలు చేయడానికి మోడీ అంగీకరించారని ట్రంప్ చెప్పంగా ఇకపై భారత్ అమెరికా, వెనెజులా నుండి చమురు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇక భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్న ప్రధాని మోడీ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా సుంకాలు 18శాతం తగ్గించడం రైతులకు గొప్ప వరం అని ఎక్స్ పోస్ట్ లో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వారం వ్యవధిలో రెండు ప్రపంచ స్థాయి వానిజ్య ఒప్పందాలను ముగించడం ద్వారా భారతదేశం ఆర్థిక వ్యవస్థను మోడీ శక్తివంతం చేశారని కొనియాడారు. సుంకాలు 18 శాతానికి తగ్గించడం వల్ల మార్కెట్ యాక్సెస్ మరియు ఎగుమతి పోటీతత్వం మెరుగుపడటం ద్వారా రైతులకు గణనీయంగా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

# నెల్లూరులో కీలక పరిణామం..

**మాజీ మంత్రి కాకాణికి నోటీసులు**



**నెల్లూరు, (నినాదం):** నెల్లూరులో ఈ రోజు నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు అందజేశారు. సీఎం చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అసభ్యవ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. నెల్లూరు రూరల్‌తో పాటు పొదలకూరు, మనుబోలులో టీడీపీ నేతల ఫిర్యాదులతో కాకాణిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం పోలీసులు కాకాణి ఇంటికి వెళ్లారు. ఆయనతో మాట్లాడి నోటీసులు అందజేశారు. విచారణకు హాజరు కావాలని సూచించారు.

**అసలేం జరిగిందంటే..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగినట్లు గుర్తించింది. గత ప్రభుత్వం ఈ తంతగం నడిచినట్లు కేసు నమోదు చేసి విచారణను సిట్‌కు అప్పగించింది. అయితే సిట్ పై వైసీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు కేసును విచారించాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు సీబీఐలోని సిట్ అధికారులు తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై విచారణ చేపట్టారు. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన డెయిరీలను వాటి యజమానులతో పాటు నిందితులందర్నీ విచారించారు. చివరకు విచారణ ముగియడంతో ఆ నివేదికను సిట్ అధికారులు సిట్‌కు సమర్పించారు. నెయ్యిలో జంతువుల కొవ్వులు కలవలేదని, కాని కల్తీ జరిగినట్లుగానే నివేదికలో పేర్కొంది.

**చంద్రబాబు సహా టీడీపీ నేతలపై...**

దీంతో సీఎం చంద్రబాబు సహా టీడీపీ నేతలపై వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని అడ్డుపెట్టుకుని తమపై ఎన్ని మాటలన్నారంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైఎస్ జగన్, అంబటి రాంబాబు, జోగి రమేశ్, బొత్సతో పాటు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సైతం ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సహా ఇతర నాయకులపైనా ఆయన అసభ్యంగా మాట్లాడారు. ఇక మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రబాబు మోహన్‌పై అయితే ఓ రేంజ్‌లో దుర్భాషలాడారు. ఈ వ్యాఖ్యలపై సోమిరెడ్డి అనుచరులు, టీడీపీ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆయా ప్రాంతాల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులు పెట్టారు. ఈ మేరకు కాకాణికి పోలీసులు నోటీసులు అందజేశారు. కేసు విచారణకు సహకరించాలని నెటీసుల్లో పోలీసులు స్పష్టంచేశారు.


# రాంబాబు కార్యాలయం, ఇంటిపై దాడి ఘటనపై కేసు



**అమరావతి, (నినాదం):** వైఎస్సార్సీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆఫీస్, ఇంటిపై దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. నాలుగు రోజుల క్రితం తన ఇల్లు, కార్యాలయం పై టీడీపీ నేతలు దాడి చేశారని అంబటి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటిపై దాడి చేసి కార్లు, ఫర్నీచర్ ధ్వంసం చేశారని, కిటికీ అద్దాలు పగలగొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడులపై చర్యల్లో భాగంగా గుంటూరు పట్టాభిపురం పోలీసులు మొత్తం 31 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. టీడీపీ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ అలియాస్ ఇసుక బుజ్జి సహా పలువురు నేతలపై కేసులు నమోదయ్యాయి. కాగా.. అంబటి రాంబాబు ప్రస్తుతం రిమాండ్ లో రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండగా.. అతన్ని విచారించేందుకు పోలీస్ కస్టడీకి ఇవ్వాల్సిందిగా నల్లపాడు పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం బెంచ్ పైకి రానుంది. కస్టడీకి కోర్టు అనుమతిస్తే రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి నల్లపాడు పోలీస్ స్టేషన్ కు ఆయన్ను తీసుకురానున్నారు. సీఎంను అసభ్యపదజాలంతో దూషించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులన్నింటిలో పోలీసులు పీటీ వారంట్లు వేయనున్నట్లు సమాచారం.

# పాలకులే గూండాల్లా, రౌడీల్లా వ్యవహరిస్తున్నారు

**• మాజీ మంత్రి విడదల రజిని**




**తాడేపల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** వైఎస్సార్‌సీపీ శ్రేణులను టార్గెట్ చేస్తూ టీడీపీ నేతల సృష్టిస్తున్న అరాచకంపై మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పాలకులే గూండాల్లా, రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం' అని టీడీపీ నేతలు మాట్లాడటం ఏ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు. ఈరోజు(మంగళవారం, ఫిబ్రవరి 3వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన విడదల రజిని.. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం అని ఎమ్మెల్యే మాధవి బెదిరిస్తున్నారు. ఆమెను టీడీపీ బలిపశువు చేస్తోందని గుర్తుంచుకుంటే మంచిది. మహిళా పక్షపాతి లాగ తెగ బిల్డప్‌లు ఇస్తారు.. మళ్లీ మీరే దాడులు చేస్తారు. కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారు. లడ్డూ ఇష్యూను డైవర్ట్ చేసేందుకు టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెట్టారు. మాపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తే.. కనీసం స్పందన లేదు. కూటమి పాలకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని గుడికెళ్లి మొక్కుకుంటే తప్పా. వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో మీకు బాగా తెలుసు కదా. వైఎ?స్సార్‌సీపీ వాళ్లు ఏ గుడికి వెళ్లొద్దని చట్టం చేయండి. తిరుమల లడ్డూ వ్యవహారంలో జరగని కల్తీని జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. మేము కూటమి నేతలను నిలదీస్తున్నామనే మాపై దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. రాష్ట్రంలో రాజ్యాంగం లేదు.. ప్రజాస్వామ్యం లేదు.. శాంతి భద్రతలు లేవు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలసీ, రెడ్‌బుక్ పాలన నడుస్తోంది. రెడ్‌బుక్ అరాచకంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మీరెన్ని దాడులు చేసినా మేము ప్రజల పక్షాన పోరాడుతాం' అని స్పష్టం చేశారు.

# పార్లమెంట్ ప్రాంగణంలో వైసీపీ ఎంపీల నిరసన



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం):** పార్లమెంట్ సమావేశాల వేళ వైసీపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడిని నిరసిస్తూ పార్లమెంట్ ముందు ఆందోళనకు దిగారు. వీ వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ కాపాడాలని అన్నారు. ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు పరిపాటిగా మారాయని మండిపడ్డారు. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఇటీవల మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయను అడ్డుకోవడం, దాడి చేసేందుకు ప్రయత్నించడంతో ఆయన రెచ్చిపోయారు. సీఎం చంద్రబాబును పరుషపదజాలంతో దూషించారు. దీంతో టీడీపీ శ్రేణులు అంబటి ఇంటిని ముట్టడించారు. ఈ క్రమంలో అక్కడ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అంబటి ఇంట్లోని కార్లు సైతం తగలబెట్టారు. మరోవైపు కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటికి సైతం నిప్పుపెట్టారు. చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆయన ఇంటిపై రాళ్లదాడికి పాల్పడ్డారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

# ముగిసిన జనసేన ఎమ్మెల్యే విచారణ..

**• పార్టీ నిర్ణయమే ఫైనల్**




**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం):** రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఓ మహిళను మోసం చేశారన్న ఆరోపణలపై జనసేన త్రిసభ్య కమిటీని నియమించిన విషయం తెలిసిందే. నేడు ఎమ్మెల్యేను త్రిసభ్య కమిటీ విచారించింది. బాధితురాలు చేసిన ఆరోపణల్లో నిజానిజాలేంటో కమిటీ ప్రశ్నించింది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన అరవ శ్రీధర్.. తనపై వచ్చిన లైంగిక ఆరోపణలకు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను త్రిసభ్య కమిటీకి ఇచ్చినట్లు తెలిపారు. తనపై పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది కమిటీ ఇచ్చే నివేదికపై ఆధారపడి ఉంటుందన్నారు. కాగా.. కొద్దిరోజులుగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై ఓ మహిళ లైంగిక ఆరోపణలు చేస్తోంది. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇప్పిస్తానని నమ్మబలికి శారీరకంగా వాడుకున్నారని, ఇప్పుడు మొఖం చాటేస్తున్నారని జనసేన ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్రదుమారం రేపాయి. ఈ క్రమంలో అరవ శ్రీధర్ వ్యవహారంపై జనసేన అధిష్ఠానం సీరియస్ అయింది. ఆరోపణలపై విచారణ చేసేందుకు త్రిసభ్య కమిటీని నియమించింది. విచారణకు రావాలని ఎమ్మెల్యేకు నోటీసులిచ్చి రోజులు గడిచినా స్పందించకపోవడంతో.. నిన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిప్పులు చెరిగారు. ఈ క్రమంలో అరవ శ్రీధర్ నేడు విచారణకు హాజరయ్యారు.

# ప్రజల ఓట్లతో గెలిచారా?.. లేక ఈవీఎంలతో గెలిచారా?'

**మాజీ మంత్రి,**

**వైఎస్సార్‌సీపీ నేత**

**పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



**అన్నమయ్య జిల్లా, ఫిబ్రవరి 3 (నినాదం):** ఏపీలో వరుసగా జరుగుతున్న పరిణామాలపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నేతల అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు ఈ ప్రభుత్వం.. ప్రజల ఓట్లతో గెలిచిందా.. లేక ఈవీఎంల ద్వారా మీరే గెలిపించుకున్నారా? అని నిలదీశారు. మంగళవారం అన్నమయ్య జిల్లాలోని సదుం మండలం ఎర్రాతివారిపల్లిలో పుంగనూరు నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, తిరుపతి,చిత్తూరు జిల్లాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి , మాజీ ఎంపీ రెడ్డప్ప తదితరులు హాజరయ్యారు. దీనిలో భాగంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. 'రాష్ట్రంలోమూడు రోజులుగా జరుగుతున్న పరిమాణాలు మీరందరు చూస్తున్నారు. ఈ ప్రభుత్వంను ప్రజలు ఓట్లతో గెలిపించారా....? ఈవీఎంలు ద్వారా గెలిపించుకున్నారా.. ?, కూటమి నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు చేస్తున్నారు. గత ఐదేళ్లలో వైఎస్ జగన్ పాలనలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదు. దీన్ని ప్రజలు గమనించాలి' అని సూచించారు.

సంపాదకీయం


# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫర వాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరొకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

## భారత జాతీయ ఉద్యమానికి బీజం..

# సహాయ నిరాకరణ ఉద్యమం

### ఫిబ్రవరి 4న చౌరి_ చౌరాలో జరిగిన ఘటన సందర్భంగా



భారతదేశ చరిత్రలో జాతీయ ఉద్యమం ఒక అపూర్వ ఘట్టం. జవహర్లాల్ నెహ్రూ తన ఆత్మ చరిత్ర "డిస్కవరీ ఆఫ్ ఇండియాలో" చెప్పినట్టు ప్రపంచంలోని ఈ ఉద్యమాలు దీనికి ఏవీ సాటి రావు అన్నది అక్షర సత్యం. క్రీస్తుశకం 19వ శతాబ్దంలో బ్రిటిష్ పాలనతో వచ్చిన వ్యవస్థాగత మార్పు విద్యావంతులైన ఒక కొత్త సామాజిక వర్గ ఆవిర్భావానికి దారి తీసింది. పాశ్చాత్య విద్య సాంస్కృతితో ప్రభావితులైన విద్యార్థికులు సామాజిక ఉద్యమాలకు పూనుకున్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం: 1919 లో జరిగిన సంఘటనలు దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయ నిరాకరణకు బీజం వేశాయి. సైతాను ప్రభుత్వానికి ఏ రూపంలోనైనా సహాయపడడం పాపం అని గాంధీజీకి అర్థమైంది. స్వరాజ్యమే అంతిమ లక్ష్యంగా ప్రజా మద్దతుతో శాంతియుత ఆశీర్వాద ఉద్యమానికి గాంధీజీ రూపకల్పన చేశారు. సహాయ నిరాకరణ పై గాంధీజీ రూపొందించిన చారిత్రక తీర్మానాన్ని 1920లో జరిగిన కలకత్తా నాగపూర్ సమావేశాల్లో కాంగ్రెస్ ఆమోదించింది. బ్రిటిష్ ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా తనకు ప్రకటించిన కైసర్_ఇ_హింద్ బిరుదును 1920 ఆగస్టులో తిరిగి ఇచ్చివేశాడు. ఆ తర్వాత చాలామంది బ్రిటిష్ ప్రభుత్వం తమకు ఇచ్చిన బిరుదులను పథకాలను త్యజించారు. 1920 నవంబర్లో జరిగిన ఎన్నికల ప్రజలు బహిష్కరించారు. 1921 ప్రారంభంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యార్థులుసమ్మెకు దిగారు. బ్రిటిష్ వ్యతిరేకత మొట్టమొదటిసారిగా జాతీయ ఉద్యమం రూపు దాల్చింది. అహింసాహితంగా ఉద్యమం కొనసాగాలని స్పష్టం చేశారు. ఉద్యమం చాలావరకు అహింసాహితంగానే కొనసాగినప్పటికీ అక్కడికక్కడ హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో గాంధీజీ హఠాత్తుగా ఆందోళనలు ఆపేస్తూ నిర్ణయం తీసుకున్నాడు.

సహాయ నిరాకరణ విధానాలు: సహాయ నిరాకరణ పిలుపునకు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రజలందరిలోనూ ఉత్సాహం పొంగి పొరలు విద్యార్థులు ఉపాధ్యాయులు తమ విద్యాసంస్థల నుండి బయటకు వచ్చి బీహార్ కాశీ విద్యాపీఠ్ గుజరాత్ విద్యాపీఠ్ జామియా మిలియా ఇస్లామియా వంటి జాతీయవాద విద్యాసంస్థల్లో చేరారు. ఎందరో న్యాయవాదులు అద్భుతంగా సాగుతున్న తమ వృత్తిని వదిలేశారు. స్వదేశీ చరకాలు జాతీయ ప్రతీకలుగా మారాయి. అధికారిక కార్యక్రమాలను బహిష్కరించారు. ఎన్నికల ప్రక్రియ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. వేల్స్ యువరాజు పర్యటనను దేశంలోని పలుచోట్ల బహిష్కరించారు. గ్రామీణ ప్రాంతాలు కూడా రాజకీయంగా చైతన్యవంతమయ్యాయి. మేడ్నాపూర్లో రైతులు పన్నులు చెల్లించేందుకు నిరాకరించారు. అస్సాం తేయాకు తోటల్లోని కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. విజయవాడలో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. రాయబరేలి ఫైజాబాదులలో కౌలు రైతులు కప్పం చెల్లించేందుకు నిరాకరించారు. చోటా నాగపూర్ ప్రాంతంలోని ఆదివాసీలు పన్నులు చెల్లించడం నిలిపివేశారు. పంజాబ్లో గురుద్వారాల నిర్వహణలో అవినీతి నిర్మూలన ఉద్యమం నడుము బిగించింది.

సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితాలు: సహాయ నిరాకరణతో ప్రజల్లో పెద్ద మార్పు సంభవించింది. ప్రభుత్వం తమ శక్తి సామర్థ్యాలను గుర్తించడం ప్రారంభించింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం సాధ్యం కాదని గుర్తించిన ప్రభుత్వం అణిచివేత చర్యలు ప్రారంభించింది. జాతీయ నేతలను జై ళ్లలోకి పంపసాగింది. ప్రభుత్వం కాంగ్రెస్ ఖిలాఫత్ సంస్థలను చట్ట వ్యతిరేక సంస్థలుగా ప్రకటించింది. సమావేశాలు ర్యాలీలను నిషేధించింది. సామూహిక అరెస్టులకు తెర లేపింది. ప్రజలు మాత్రం జైలు అన్న అరెస్టులను భయపడడం మానేశారు. జైళ్ళను ప్రార్థమానా మందిరాలుగా భావించడం ప్రారంభించారు. 1922 ఫిబ్రవరి 4వ తేదీన భారతం లోని సామూహిక శాసనోల్లంఘన కార్యక్రమాన్ని గాంధీజీ ప్రకటించారు. అయితే అంతకంటే ముందే ఉత్తర ప్రదేశ్ లోని చౌరీ _చౌర లో జరిగిన హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. అక్కడ రైతులపై పోలీసులు కాల్పులు జరపడంతో ఆగ్రహించిన ప్రజలు పోలీస్ స్టేషన్ పై దాడి చేసి దాన్ని కాల్చివేశారు. దాంతో 22 మంది పోలీసులు సజీవ దహనమయ్యారు. ఈ సంఘటనను తీవ్రంగా తీసుకున్న గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అర్ధాంతరంగా ముగిస్తూ నిర్ణయం తీసుకున్నాడు. గాంధీజీ సలహాతో సహాయ నిరాకరణకు బదులుగా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ విధంగా 1922 ఫిబ్రవరి 4వ తేదీన చౌరా_ చౌరి ఘటన చరిత్ర పుటల్లో గణితికెక్కిన సంఘటనగా చరిత్రలో నిలిచిపోయింది.

**పందిరి: శ్రీనివాసులు.**
ఎంఏ( జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే( జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

**తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**

హైదరాబాద్ : తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది.

# అవయవ మార్పిడిలో భారత వైద్య విప్లవం

**రాజ్ వీర్ సింగ్ యాదవ్ పరిశోధన ప్రస్తానం**

**ఫిబ్రవరి 4...మూడు రాష్ట్రపతుల గౌరవ శస్త్ర వైద్యుడు**

**– రాజ్ వీర్ సింగ్ యాదవ్ వర్ధంతి**



ఆధునిక భారత వైద్య చరిత్రలో అవయవ మార్పిడి శాస్త్రం ఒక విప్లవాత్మక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడే లక్షలాది రోగులకు కొత్త జీవనావకాశాలను కల్పించిన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స రంగంలో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన మహోన్నత వైద్య శాస్త్రవేత్తల్లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ అగ్రగణ్యుడు. ఆయన చేసిన కృషి కేవలం ఒక శస్త్రచికిత్స విజయానికి పరిమితం కాకుండా, భారత వైద్య విజ్ఞానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన చారిత్రక అధ్యాయంగా నిలుస్తుంది.

ఆర్. వి. ఎస్. యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బదౌన్ జిల్లా నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, విద్య పట్ల అపారమైన ఆసక్తి, మానవ సేవ పట్ల గాఢమైన నిబద్ధత ఆయన జీవిత దిశను నిర్ణయించాయి. లక్నో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించిన ఆయన 1961లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1964లో ఎంఎస్ (సర్జరీ) పట్టాను పొందారు. శస్త్ర చికిత్సలో ప్రావీణ్యం సాధించాలన్న ఆకాంక్షతో అంతర్జాతీయ స్థాయిలో మరింత శిక్షణ పొందిన ఆయన 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఐసిఎస్ (జనరల్ సర్జరీ), 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఎసిఎస్ (సాధారణ శస్త్రచికిత్స) వంటి ప్రతిష్ఠాత్మక గౌరవాలను అందుకున్నారు.

వైద్య వృత్తిలో ప్రారంభ దశ నుంచే యాదవ్ సంప్రదాయ శస్త్రచికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా, అప్పటివరకు భారతదేశంలో అరుదుగా చర్చకు వచ్చిన అవయవ మార్పిడి శాస్త్రంపై దృష్టి సారించారు. మూత్ర పిండాల వైఫల్యం కారణంగా ప్రతీ ఏడాది వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. డయాలిసిస్ వంటి చికిత్సలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తుండగా, శాశ్వత పరిష్కారంగా కిడ్నీ మార్పిడి అవసరమని ఆయన స్పష్టంగా గ్రహించారు. అయితే అప్పటి భారత వైద్య వ్యవస్థలో సాంకేతిక పరిమితులు, శిక్షణా లోపాలు, నైతిక సందేహాలు ఈ రంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి.

ఈ పరిస్థితుల మధ్యనే 1973లో చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్)లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ భారతదేశంలో మొట్టమొదటి విజయవంతమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇది భారత వైద్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటివరకు విదేశీ వైద్య సంస్థలకే పరిమితమైన ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను దేశీయ స్థాయిలో సాధించడం ద్వారా ఆయన లక్షలాది భారతీయులకు ఆశాజ్యోతిని వెలిగించారు. ఈ విజయం భారతదేశంలో అవయవ మార్పిడి కార్యక్రమాలకు పునాది వేసింది.

కిడ్నీ మార్పిడిలో సాధించిన విజయంతో యాదవ్ అక్కడితో ఆగలేదు. మూత్రపిండాల సంబంధిత జన్యు లోపాలతో గర్భస్థ శిశువులు ఎదుర్కొనే సమస్యలపై ఆయన దృష్టి మరింత కేంద్రీకృతమైంది. గర్భంలోనే కిడ్నీలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, జన్మించిన వెంటనే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యానికి దారితీసే పరిస్థితులు అనేక కుటుంబాలను విషాదంలో ముంచుతున్నాయి. ఈ సమస్యలకు పుట్టిన తర్వాత చేసే చికిత్సలు పరిమిత ఫలితాలే ఇస్తున్నాయని గ్రహించిన యాదవ్, గర్భస్థ దశలోనే శస్త్రచికిత్స ద్వారా జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు.

ఇదే సందర్భంలో ఆయన చేసిన పరిశోధనలు మూత్ర పిండ మార్పిడీ లేదా ఫీటల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే విప్లవాత్మక భావనకు దారి తీశాయి. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం అనేది అత్యంత సున్నితమైన ప్రక్రియ. ఇది కేవలం శస్త్ర నైపుణ్యమే కాకుండా భ్రూణ విజ్ఞానం, ఇమ్యూనాలజీ, జన్యు వైద్య శాస్త్రం, ప్రసూతి వైద్యం వంటి అనేక విభాగాల సమన్వయాన్ని కోరుతుంది. యాదవ్ ఈ అన్ని రంగాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయంగా సాధ్యమైన మార్గాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

మూత్ర పిండ మార్పిడీ శస్త్రచికిత్స లక్ష్యం గర్భంలోనే శిశువు మూత్రపిండాల పనితీరును ప్రారంభించడం లేదా కనీసం ప్రాణాపాయ స్థితిని నివారించడం. పుట్టిన వెంటనే డయాలిసిస్ వంటి కఠిన చికిత్సలకు లోనవ్వాల్సిన పరిస్థితిని తగ్గించడం, శిశువు సాధారణ శారీరక అభివృద్ధికి అవకాశం కల్పించడం ఈ విధానంతో సాధ్యమవుతుందని ఆయన పరిశోధనలు సూచించాయి. ఈ ఆలోచన అప్పటి వైద్య ప్రపంచంలో విస్తృత చర్చకు దారితీసింది.

యాదవ్ చేసిన కృషిలో మరో ముఖ్యమైన అంశం వైద్య నైతికత. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు వంటి అంశాలతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయం. అందువల్ల చికిత్స ప్రయోజనాలు, ప్రమాదాలు, విజయావకాశాలను శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాత మాత్రమే ఈ విధానాలను అనుసరించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఈ బాధ్యతాయుత దృక్పథమే ఆయనను కేవలం శస్త్రచికిత్స నిపుణుడిగా కాకుండా మానవతా విలువలతో కూడిన వైద్య శాస్త్రవేత్తగా నిలిపింది.

డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ చేసిన సేవలకు గుర్తింపుగా 1982లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆయన భారతదేశంలో మొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రవైద్యుడిగా ఈ గౌరవాన్ని అందుకోవడం మరో చారిత్రక ఘట్టం. ఇది ఆయన వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా భారత వైద్య శాస్త్రానికి దక్కిన గౌరవంగా భావించబడింది.

వైద్య రంగంలో ఆయన ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. వరుసగా ముగ్గురు భారత రాష్ట్రపతులు – డాక్టర్ నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకట రామన్ – లకు గౌరవ శస్త్ర వైద్యుడిగా సేవలందించడం ఆయనపై దేశం ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ బాధ్యతల్లో ఆయన అత్యున్నత వృత్తి నైపుణ్యాన్ని, నైతిక విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలిచారు. 2006 ఫిబ్రవరి 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

మొత్తానికి డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ జీవితం భారత వైద్య విజ్ఞానంలో ఒక ప్రేరణాత్మక అధ్యాయం. మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను భారతదేశంలో సాధ్యంగా మార్చిన విజ్ఞానిగా, ఫీటల్ కిడ్నీ మార్పిడీ వంటి అత్యాధునిక ఆలోచనలకు బాటలు వేసిన శాస్త్రవేత్తగా ఆయన చేసిన కృషి తరతరాల వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మానవ జీవితాన్ని కాపాడాలన్న సంకల్పం, శాస్త్రీయ దృష్టి, నైతిక బాధ్యత – ఈ మూడు సమన్వయంతో ముందుకు సాగిన ఆయన ప్రయాణం భారత వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

# మీ వేలు ఎవరిని ఎన్నుకోబోతోంది?

**వేలిపై సిరా చుక్క పడబోతోంది.. ఐదేళ్ల భవిష్యత్తును శాసించబోతోంది. ఆ చిన్న గుర్తు కేవలం ఓటుకు సాక్ష్యం మాత్రమే కాదు, మీ వీధి వెలుగుకు, మీ పట్టణ ప్రగతికి అది ఒక బలమైన హామీ. మురికి కాల్వల నిర్వహణ నుంచి మున్సిపల్ కార్యాలయాల పారదర్శకత వరకు మన నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే క్షేత్రస్థాయి సమరానికి తెలంగాణ వేదికైంది. ఈ ఎన్నికలు కేవలం అధికారం కోసం జరిగే పోటీ కాదు ప్రజాస్వామ్య ఫలాలను నేరుగా ప్రజల ముంగిటకు చేర్చే ఒక మహత్తర అవకాశం. మీ వార్డు ప్రగతి రథ సారథి ఎవరో నిర్ణయించే సమయం వచ్చేసింది.**

**పట్టణ ప్రగతికి దిక్సూచి:**
భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పురపాలక ఎన్నికలు క్షేత్రస్థాయి పాలనకు అసలైన పునాదులుగా నిలుస్తాయి. పట్టణ ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాథమిక సేవలన్నీ పురపాలక వ్యవస్థ ద్వారానే అమలవుతాయి. అందుకే ఈ ఎన్నికల్లో పౌరుల చురుకైన భాగస్వామ్యం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అత్యంత ఆవశ్యకం. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో, పారదర్శకమైన పురపాలక పాలన పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**గణాంకాల్లో ప్రజా చైతన్యం:**
రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన సమాచారం ప్రకారం, తెలంగాణలో 116 మునిసిపాలిటీలు, 7 నగర పాలక సంస్థలు ఈ ఎన్నికల్లో భాగస్వామ్యమవుతున్నాయి. మొత్తం 2,996 వార్డుల్లో సుమారు 52,43,023 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. వీరిలో 26,80,014 మంది మహిళా ఓటర్లు, 25,62,639 మంది పురుష ఓటర్లతో పాటు 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ విస్తృత పౌర భాగస్వామ్యం పట్టణ పాలనలో సంభవించబోయే సానుకూల మార్పులకు స్పష్టమైన సూచిక.

**రాజకీయ బహుముఖ పోటీ:**
ఈసారి పురపాలక ఎన్నికలు బహుముఖ పోటీతో రసవత్తరంగా సాగుతున్నాయి. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, భారత జాతీయ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాద్–ఉల్–ముస్లిమిన్, తెలంగాణ జన సమితి, బాహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ కొన్ని నగర ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని కొనసాగిస్తాయి. అదనంగా, ఇతర చిన్న పార్టీలతో పాటు వేల సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండటంతో ప్రతి వార్డులో సగటున 6 నుంచి 8 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అంచనా. ఇది ఎన్నికలను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తోంది.

**పాలనా కాలక్రమం:**
ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ అధికారిక ప్రకటనల ప్రకారం, పురపాలక పోలింగ్ ఫిబ్రవరి 11, 2026న ఒకే విడతలో నిర్వహించనున్నారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా అంతరాయం కలిగితే ఫిబ్రవరి 12న తిరిగి పోలింగ్ నిర్వహించే వెసులుబాటు ఉంది. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించగా, ఫిబ్రవరి 16న మేయర్లు లేదా చైర్మన్ల ఎంపికతో ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఇది రాజ్యాంగపరమైన గడువులకు అనుగుణంగా, స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసేందుకు చేపడుతున్న చట్టబద్ధమైన ప్రక్రియ.

**న్యాయపరమైన విధి:**
రాజ్యాంగ దత్తమైన అధికారం భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ భాగం, పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నేరుగా ప్రజల ప్రాథమిక అవసరాలతో ముడిపడి ఉన్నాయి. స్థానిక స్వపరిపాలన అనేది కేవలం అధికార వికేంద్రీకరణ మాత్రమే కాదు, అది పౌరుడికి అప్పగించిన సామాజిక బాధ్యత. ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా, విచక్షణతో ఓటు వేయడం ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం. కుల మతాలకు అతీతంగా అభివృద్ధినే ప్రమాణంగా తీసుకుని ఓటు వేయడమే పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం.

**వివేకంతో కూడిన తీర్పు:**
పట్టణ భవిష్యత్తుకు బాట పురపాలక ఎన్నికలు కేవలం తాత్కాలిక నినాదాల పోటీ కాదు ఇవి మన నగరాల భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపులు. వేలిపై పడే సిరా చుక్క బాధ్యతకు చిహ్నమైతే, ఆ వేలు ఎన్నుకున్న నాయకత్వమే పట్టణ వికాసానికి ప్రాణం. ఎన్నికలతో ప్రజాస్వామ్యం ముగియదు, అక్కడే బాధ్యతాయుత పాలన మొదలవుతుంది. మీ వీధి వెలగాలంటే, మీ పట్టణం గెలవాలంటే ఫిబ్రవరి 11న మీ ఓటు హక్కును చట్టబద్ధంగా, విచక్షణతో వినియోగించుకోవడమే నిజమైన పౌర ధర్మం. వివేకంతో ఓటు వేద్దాం.. వికాసానికి దారి చూపుదాం.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**



### పసుపు పాలు
# తాగుతున్నారా?
**అయితే ఈ ఒక్క పొరపాటు అస్సలు చేయకండి..**



**భారతీయ ఇళ్లలో రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగడం అనేది ఒక ఆచారం. జలుబు చేసినా, ఒళ్లు నొప్పులుగా ఉన్నా, రోగనిరోధక శక్తి పెంచుకోవాలన్నా మనకు గుర్తొచ్చే మొదటి చిట్కా ఇదే.**

అయితే మనలో చాలామంది పసుపు పాలు తయారు చేసేటప్పుడు ఒక కీలకమైన పొరపాటు చేస్తున్నారని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ ఒక్క తప్పు వల్ల పసుపులోని గుణాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. పసుపులో కర్కుమిన్ అనే అద్భుతమైన పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. అయితే కర్కుమిన్‌కు ఒక బలహీనత ఉంది. ఇది మన రక్తంలో అంత సులభంగా కలిసిపోదు. మనం పసుపును కేవలం పాలతో కలిపి తాగితే అందులోని కర్కుమిన్ శరీరానికి పూర్తిగా అందదు. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో చిటికెడు మిరియాల పొడి తప్పనిసరిగా వేయాలి. మిరియాల్లో పైపెరిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది పసుపులోని కర్కుమిన్‌ను శరీరం గ్రహించే శక్తిని ఏకంగా 2,000% పెంచుతుంది. అంటే మీరు మిరియాలు వేయకుండా పసుపు పాలు తాగితే, మీరు ఆశించిన ఆరోగ్య ప్రయోజనాలు మీకు అందవు.

కర్కుమిన్ కొవ్వులో కరుగుతుంది. కాబట్టి పాలలో చిటికెడు నెయ్యి లేదా కొబ్బరి నూనె వేస్తే అది వేగంగా శరీరానికి అందుతుంది. తెల్ల చక్కెర ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పసుపు పాలలో సహజమైన తీపి కోసం బెల్లం లేదా తేనె వాడటం మంచిది. ప్యాకెట్ పసుపు కంటే పసుపు కొమ్ములను దంచి వాడితే దాని ఫలితం అద్భుతంగా ఉంటుంది. రాత్రి పూట పసుపు పాలు తాగడం వల్ల ఒత్తిడి తగ్గి గాఢ నిద్ర పడుతుంది. కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులను తగ్గించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసి చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. పసుపు పాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. పసుపు పాలు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ.. అతిగా తాగడం వల్ల వేడి చేసే అవకాశం ఉంటుంది. అలాగే గర్భిణీలు, కిడ్నీలో రాళ్లు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.


# ప్రయాణాల్లోనూ తాజాగా మెరిసిపోండి..
**మీ కోసమే ఈ సింపుల్ స్కిన్ కేర్ టిప్స్**



**ప్రయాణం అంటే కేవలం కొత్త చోట్లను చూడడం, ఫోటోలు తీయడం మాత్రమే కాదు. అయితే, సాధారణంగా మన చర్మం ప్రయాణ సమయంలో అనేక సమస్యలకు గురవుతుంది. దుమ్ము-ధూళి, ఎండ, చల్లటి గాలి, వాతావరణ మార్పులు, చెమట.. వీటి ప్రభావం మన చర్మంపై ఉంటుంది. దీంతో మొటిమలు, దద్దుర్లు, పొడిబారడం, చర్మం నిర్జీవంగా మారడం లాంటి సమస్యలు ఎదుర్కొవాల్సి ఉంటుంద. కానీ, కొన్ని సింపుల్ చిట్కాలతో మీరు ఎక్కడికి వెళ్లినా, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్‌గా, సౌందర్యవంతంగా ఉంచవచ్చు.**

**1. ముఖాన్ని శుభ్రంగా ఉంచడం**

ప్రయాణంలో ముఖంపై ధూళి, ఇసుక వలన రాత్రికి గుడ్‌నైట్ రిట్యూయల్ మిస్ అవ్వడం సహజం. కానీ దీన్ని మినహాయిస్తే మొటిమలు, దద్దుర్ల సమస్యలు ఎదురవుతాయి. తేలికపాటి ఫేస్ వాష్ ఉపయోగించడం ఉత్తమం. లేదంటే నీరు లేకుండా ఉపయోగించగల క్లెన్సింగ్ వాటర్ కూడా చాలా సౌకర్యవంతం, ముఖ్యంగా రైలు, విమానం ప్రయాణంలో ఇది ఉపయోగించవచ్చు. రోజుకు కనీసం రెండు సార్లు ముఖాన్ని శుభ్రం చేసుకోవడం చర్మానికి తక్షణం మెరుగుదల అందిస్తుంది.



**2. మాయిశ్చరైజ్ చేయడం - చర్మాన్ని హైడ్రేట్ చేయండి**

ఎండ, విమానాల్లోని ఏసీ, పర్వతాల చల్లటి గాలి చర్మాన్ని త్వరగా పొడిగా, గరుకుగా చేస్తాయి. కాబట్టి.. తేలికపాటి కానీ గుణవంతమైన మాయిశ్చరైజర్ ప్రతి చోటా తీసుకోవడం అవసరం. ఎక్కువగా ప్రయాణించే ముందు ఉదయం, రాత్రి మాయిశ్చరైజర్ ఉపయోగించడం వల్ల చర్మం మృధువుగా ఉంటుంది.

**3. సన్‌స్క్రీన్ - ఎండ నుంచి రక్షణ**

చాలా మంది వ్యక్తులు "సూర్యరశ్మి కేవలం బీచ్‌కి మాత్రమే" అనుకుంటారు. నిజంగా, ఎక్కడ ఉన్నా సూర్యుడు చర్మానికి దెబ్బతీస్తాడు. బయటకు వెళ్లే కనీసం 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ అప్లై చేయండి. అవసరమైతే, రోజుకు 3 సార్లు సన్‌స్క్రీన్ రీఅప్లై చేయండి. దీంతో మీ చర్మం పొడి బారగుండా, దెబ్బతినకుండా ఉంటుంది.

**4. ఫేస్ మిస్ట్ - తక్షణ తాజాదనం**

దూర ప్రయాణాలలో అలసట, ఎండ, పొడి గాలి వల్ల చర్మం ఒడిసిపోతుంది. ఫేస్ మిస్ట్ చర్మానికి తక్షణ సొగసైన హైడ్రేషన్ ఇస్తుంది. వేసవిలో, మీ బ్యాగులో ఎల్లప్పుడూ ఇది ఉంచడం మంచిది.

**5. లిప్ బామ్, ఫేస్ వైప్స్**

చాలామంది ప్రయాణంలో పెదవులు పగిలిపోవడం సమస్యగా ఎదుర్కుంటారు. హైడ్రేటింగ్ లిప్ బామ్ ప్రతి వాకేషన్‌లో తప్పనిసరి. మృదువైన ఫేస్ వైప్స్ కూడా ముఖం శుభ్రంగా ఉంచడానికి, వెంటనే ధూళిని తొలగించడానికి ఉపయోగపడతాయి. అందమైన గమస్థానాలకు ప్రయాణం ఆహ్లాదకరమే అయినప్పటికీ, చర్మం మీద ఎల్లప్పుడూ ప్రభావం చూపుతుంది. క్రమమైన కేర్ రూటీన్, తేలికపాటి ఉత్పత్తులు, హైడ్రేషన్ అలవాట్లు పాటిస్తే, మీరు ఎక్కడ ఉన్నా తాజాగా, మృదువుగా, ఆరోగ్యంగా ఉన్న చర్మం పొందవచ్చు.

# బుల్ బుల్లెట్ పరుగు..
### మదుపర్ల సంపద 12 లక్షల కోట్లు పైకి..




**ముంబయి: చాలా రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఎన్నాళ్లగానో వేచి చూస్తున్న అమెరికాతో ట్రేడ్ డీల్‌పై స్పష్టత రావడంతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు బుల్లెట్‌లా బుల్ రన్ కొనసాగింది. ఫలితంగా సెన్సెక్స్ 2 వేల పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,700 ఎగువకు చేరింది. అన్ని రంగాల స్టాక్స్ లాభపడ్డాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల**




**మొత్తం విలువ రూ.12 లక్షల కోట్లు పెరిగి రూ.467.35 లక్షల కోట్లకు చేరింది.**

భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం రాత్రి ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికా దిగుమతులపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం సుంకాలు 18 శాతానికి దిగి రానున్నాయి. ఈ ప్రకటన స్టాక్ మార్కెట్ సూచీలకు కొత్త బూస్ట్ ఇచ్చింది.

బుల్ పరుగు ఇలా: ట్రంప్ ప్రకటన నేపథ్యంలో సెన్సెక్స్ ఆరంభంలోనే దాదాపు 3600 పాయింట్ల లాభంతో 85,323.20 వద్ద (క్రితం ముగింపు 81,666.46) ప్రారంభమైంది. ఓ దశలో 4 వేలకు పాయింట్ల లాభంతో 85,871.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2072.67 పాయింట్ల లాభంతో 83,739.13 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 26,341.20 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద స్థిరపడింది.

కోలుకున్న రూపాయి: దేశీయ కరెన్సీ రూపాయి కూడా కోలుకుంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ సోమవారం 91.51గా ఉండగా.. ట్రేడ్ డీల్ నేపథ్యంలో ఒక్కరోజులోనే 1.36 శాతం బలపడి 90.26కి చేరింది. రూపాయి విలువ ఈ స్థాయిలో బలపడడం ఇదే తొలిసారి.

ఆ రెండూ మినహా: సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ (9.12 శాతం), బజాజ్ ఫైనాన్స్ (6.68 శాతం), ఇండిగో (5.51 శాతం), పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ (283.25), సన్‌ఫార్మా (4.54) చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4921 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# మళ్లీ పెరిగిన బంగారం.. వెండి ధరలు

**హైదరాబాద్:** తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

### నెలకు రూ.49 వేలతో
# ఇంటికి టెస్లా వై

**దిల్లీ: అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ టెస్లా (Tesla) దేశీయంగా తన విక్రయాలు పెంచుకునేందుకు కొత్త వ్యూహంతో ముందుకొచ్చింది. ఎక్స్ఛేంజీ ఆఫర్‌తో పాటు, ఈఎంఐ సదుపాయాన్ని ప్రకటించింది. గతేడాది భారత్‌లో లాంచ్ చేసిన మోడల్ వైకి ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో ఈ ఆఫర్లకు తెరతీసింది.**


పెట్రోల్, డీజిల్ కార్ల వినియోగదారులు ఎలక్ట్రిక్ కారుకు మారాలనుకుంటే ఎక్స్ఛేంజ్‌పై రూ.3 లక్షల వరకు ప్రోత్సాహకాలను టెస్లా ఆఫర్ చేస్తోంది. లేదంటే రూ.6 లక్షల డౌన్‌పేమెంట్‌తో నెలకు రూ.49 వేలు ఈఎంఐ చెల్లించడం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ కారును సొంతం చేసుకోవచ్చని టెస్లా పేర్కొంది. సాధారణ కార్లతో ఈవీని సొంతం చేసుకోవడం ద్వారా ఫ్యూయల్, నిర్వహణ ఖర్చుల రూపేణా నెలకు రూ.20వేల వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపింది. అప్పుడు వాస్తవంగా చెల్లించేది రూ.29 వేలేనని తెలిపింది.



టెస్లా మోడల్ వై కారు దేశీయంగా రూ.60 లక్షల ధరకు విడుదలైన సంగతి తెలిసిందే. తొలినాళ్లలో ఈ కారు కొనుగోలుకు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచారు. బుకింగ్‌ల వద్దకు వచ్చేసరికి ఆ సంఖ్య వందలకు చేరింది. అందులో రిజిస్ట్రేషన్ చేసుకునేవరకు వెళ్లింది మాత్రం కొందరే. ఫాడా డేటా ప్రకారం.. గతేడాది టెస్లా 225 కార్లను విక్రయించింది. దేశంలో మొత్తం ఈవీ కార్ల విక్రయాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువ. 2024లో దేశంలో 99,875 ఈవీ కార్లు అమ్ముడుకాగా.. 2025లో 77 శాతం వృద్ధితో 1,76,817 యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. అధిక ధర వల్ల మోడల్ వై లగ్జరీ సెగ్మెంట్‌లోకి వెళ్లిపోయింది. ఆ ధరలో బీఎండబ్ల్యూ, బీవైడీ వంటి కార్లు మెరుగైన ఫీచర్లతో లభిస్తుండటం.. మోడల్ వై కస్టమర్లను ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఈ నేపథ్యంలో ఆఫర్లను ప్రకటించడం గమనార్హం.

### ఉడికించిన గుడ్డు.. ఆమ్లెట్..
# ఏది మంచిది..?
### బరువు పెరగొద్దంటే మాత్రం..





గుడ్డు మంచిదే కానీ.. దీని విషయంలో ఓ సందేహం కూడా దాగుంది.. ఉడికించిన గుడ్డు లేదా ఆమ్లెట్ తినడం.. ఇందులో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది..? అనే దానిపై ప్రజలు తరచుగా గందరగోళానికి గురవుతుంటారు. అయితే.. బరువు తగ్గడానికి, బరువు పెరగడానికి గుడ్లు ఎలా తినాలి..? డైటీషియన్లు ఏం చెబుతున్నారు.. ఉడికించిన గుడ్డు లేదా ఆమ్లెట్ మంచిదా..? అనే వివరాలను తెలుసుకుందాం..

**బరువు తగ్గడానికి ఏది మంచిది?**

మీరు బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే.. ఉడికించిన గుడ్లు ఉత్తమ ఎంపికగా పరిగణించబడతాయి. ఉడికించిన గుడ్లలో నూనె లేదా కొవ్వు ఉండవు.. కాబట్టి వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. వాటిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది.. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇది తరచుగా ఆకలి బాధలను నివారిస్తుంది. ప్రతిరోజూ అల్పాహారంగా ఒకటి నుండి రెండు ఉడికించిన గుడ్లు తినడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. ఇది కొవ్వును కాల్చేస్తుంది. అందువల్ల, ఉడికించిన గుడ్లు తినడం ముఖ్యంగా ఆహారంలో ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

**బరువు పెరగడానికి ఏది సరైనది?**

మరోవైపు, మీరు బరువు పెరగాలని చూస్తున్నట్లయితే, ఆమ్లెట్ మంచి ఎంపిక కావచ్చు. నూనె, వెన్న, ఉల్లిపాయలు, టమోటాలు.. కొన్నిసార్లు జున్ను కూడా దీని తయారీలో ఉపయోగించవచ్చు. ఇది దాని క్యాలరీ కంటెంట్‌ను పెంచుతుంది.. ఇలా బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. అందువల్ల, వ్యాయామం చేసే వ్యక్తులు, ఆమ్లెట్‌లు తినడం వల్ల వారికి ఎక్కువ శక్తి లభిస్తుంది.. ఇది కండరాలను నిర్మించడంలో సహాయపడుతుంది. ఆమ్లెట్‌లను సరైన మొత్తంలో తినడం వల్ల మీరు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగవచ్చు.

**ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం?..**

ఉడికించిన గుడ్డు, ఆమ్లెట్.. రెండూ మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు వాటిని సరైన పద్ధతిలో, సరైన పరిమాణంలో తినాలి. తక్కువ నూనెతో తయారుచేసిన ఆమ్లెట్ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉడికించిన గుడ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.

అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. గుడ్డు తినే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

ఉరుకులు పరుగుల ప్రస్తుత కాలంలో చాలామంది పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి ఎక్కువగా తెలుసుకుంటున్నారు..



అంతేకాకుండా అవగాహనను పెంచుకుంటున్నారు. తత్ఫలితంగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అనుసరించాలని కోరుకుంటారు. ముఖ్యంగా ఫిట్‌నెస్ ఔత్సాహికులు, జిమ్‌కు వెళ్లేవారు.. తమ ప్రోటీన్ తీసుకోవడం గురించి ప్రత్యేకంగా ఆందోళన చెందుతారు.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రోటీన్ ను భర్తీ చేయడానికి గుడ్లను వారి ఆహారంలో చేర్చుకుంటారు. గుడ్డులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది..



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి.. కారింగుల నర్సింగరావు

### స్ఫూర్తి ప్రదాత, గ్రామ వ్యవస్థాపక విధాత

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, ఫిబ్రవరి 3(నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్ఫూర్తి ప్రదాత, గ్రామ వ్యవస్థాపక విధాత, మన కారింగుల నర్సింగ్ రావు గౌడేనని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజాసేవకే తన జీవితం అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి జవహర్ నగర్ వ్యవస్థపకులు మాజీ సర్పంచ్ నర్సింగ్ రావ్ గౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం నర్సింగ్రావుగౌడ్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నర్సింగ్ రావ్ గౌడ్ ఎంతో కృషి చేశారని, ప్రజా సేవకే తన జీవితం అంకితం చేశాడని కొనియాడారు. పేదలకు నిలయమైన జవహర్ నగర్ గ్రామానికి రూపురేఖలు తీసుకొచ్చి ప్రత్యేకమైన మున్సిపల్ కార్పొరేషన్ గా ఎదిగిన తీరు తదనంతరం గ్రేటర్ లో కలిసిన విధానం వెరసి జవహర్ నగర్ రూపు రేఖలు మార్చిన ఘనత కారింగుల నర్సింగ్ రావుకే చెందుతుందని తెలిపారు. జనం కోసమే జీవించిన నాయకుడు జనం కోసమే మరణించిన ధీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ వేణు, నాయకులు బూడిద వెంకటేష్, రమేష్ చారి దయాకర్ చారి, నందుగౌడ్, సాయికృష్ణ, రాజుయాదవ్, శంకర్ తదితరలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**కాప్రా, ఫిబ్రవరి 3 (నినాదం) :** కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్‌లోని సరస్వతి శిశు మందిర్ సమీపంలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా పనులు మంజూరు చేసి ప్రారంభించినందుకు డివిజన్ వాసులు కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.సీతారాం రెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసీ డైరెక్టర్) నాగిళ్ల బాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, చిందం బాల్ నర్సింహ, సుజీత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మైలారం బాల్ నర్సింహ, ప్రకాష్ రెడ్డి, యూత్ నాయకులు చేరన్, సాకెత్ గౌడ్, మైనారిటీ నాయకుడు కరీముల్లా, హరి నాయకు, వెంకట్ రెడ్డి, భాను నేత, రమేష్, సుధీర్, రాజేష్, రామా రెడ్డి, మున్ని, గిరిజ, నవనీత, సంధ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

### స్మశానవాటిక తొలగింపు అంశంపై

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీ నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్థులు తెలిపారు. ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో ఈ స్మశాన వాటిక అభివృద్ధి కోసం నిధులు సహితం కేటాయించారు..ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దానిని కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

### జిల్లా ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి





**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 3(నినాదం):** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆదిశగా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలికులు మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు. పూర్తి స్థాయి లో శిక్షణ తీసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూతు కి ఒక మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, విధులు నిర్వహించే సమయంలో తప్పకుండ గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఏజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చెయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పని విధానాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక్కసారి ఓటింగ్ శాతంని తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవాంఛిత సంఘటనలు జరిగే పరిస్థితులను గమనిస్తూ, ఏవైనా ఉంటే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. పోలింగ్ అధికారి పోలింగ్ బూతు లో జరిగే అంశాలను్రూా డైరీ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ఏ సమయానికి ప్రారంభం, ఏ సమయానికి ముగుస్తుందో నమోదు చేయాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారా లేదా చూడాలని అన్నారు.

ఒకవేళ సమయం ముగిస్తే ఎంతమంది క్యూలో నిలబడి ఉన్నారో వారికి స్లిప్ లు ఇచ్చారా లేదా అని గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిశాక ఫారం లు సరిగా నింపారా లేదా అనే అంశాన్ని రిపోర్ట్ లో నమోదు చేయాలని సూచించారు.తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణనిచ్చారు.

### ఎన్నికల నియమావళిని

# కఠినంగా అమలుచేస్తాం

### డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ




**వికారాబాద్, ఫిబ్రవరి 3(నినాదం):** మునిసిపల్ ఎన్నికల నిర్వహణ భాగంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఒరియెంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట అమలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రాఐ పి ఎస్ మాట్లాడుతూ జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, గస్తీ చర్యలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. అదేవిధంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం, నగదు, బహుమతుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి, ఎలాంటి అనుమానాస్పద విషయాలు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులను

## తక్షణమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన ఎస్పీ స్నేహమెహ్రా ఐపిఎస్



**వికారాబాద్, ఫిబ్రవరి 3 (నినాదం):** ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎస్పీ సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేసి న్యాయసమ్మతంగా పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని, ప్రతి పిర్యాదుపై నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా తమ సమస్యలను భయపడ కుండా నేరుగా పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. చట్ట పరి రక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని సంపాదించడమే పోలీస్ శాఖ యొక్క బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, దీనివల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆమె అన్నారు.

### డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 (నినాదం):** గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్దే లక్ష్యమని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో రోడ్డు నెంబర్ 8, రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ 12 లో 25 లక్షల రూపాయల వ్యయం తో జరుగబోతున్న సీ సీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారం తో గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తున్నానని, అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ పట్నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, ఫిబ్రవరి 3(నినాదం):** మచి బల్లారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ చిల్డ్రన్స్ పార్క్ లో ఓపెన్ జిమ్ ను కాలనీవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మచ్చ బొల్లారం డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని. మచ్చ బొల్లారం డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. అపరిష్కృత పనులను పూర్తి చేస్తానని కాలనీవాసులకు అభయం ఇచ్చారు. తన డివిజన్ ను అగ్రగామిగా నిలపడమే తన ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కాలనీవాసులు ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,సెక్రటరీ శ్రీధర్ రావు, వికాస్ రావు ,రాజిరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి ,లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్సాగర్ రావు, శ్యాం రావు, సునీత ,సుష్మ, లక్ష్మి, మమత స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి ,వెంకటేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి





### కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, ఫిబ్రవరి 3(నినాదం):** ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ను పరిశీలించారు. ల్యాబ్ రూములన్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీఫ్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# హామీ నిలబెట్టుకున్న సర్పంచ్



**కొల్చారం, ఫిబ్రవరి 3(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీని కొల్చారం మండలం చిన్న ఘణపురు గ్రామా సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే చిన్న ఘణపురు గ్రామంలో ఎవరైనా ఆడపిల్ల పుడితే మీ ఇంటి మహాలక్ష్మి కి మా ఇంటి చిరు కనుకగా 5116 రూపాయలు సొంత డబ్బులు ఇస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం చాకలి జ్యోతి శ్రీనివాస్ దంపతులకు ఆడపిల్ల పుట్టినందుకు మంగళవారం గ్రామస్థుల సమక్షంలో జ్యోతి శ్రీనివాస్ దంపతులకు 5116 నగదు అందజేశారు. సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నిర్ణయం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## గరీబోళ్ల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత నర్సింగ్ రావుగౌడ్

- **జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య**



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 3 (నినాదం):** పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా నర్సింగరావు గౌడ్ నిలస్తారని యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య తెలిపారు. నర్సింగరావు గౌడ్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ బలహీన వర్గాలకు గూడు దక్కాలని పోరాడిన మహోన్నతమైన నాయకుడని చివరి శ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం వెనకడుగు వేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకర్ చారి, నాయకులు ప్రసాద్ గౌడ్, అహ్మద్ పాషా, మధు, ఖాసిం ,బీసీ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 (నినాదం):** నేరేడ్ మెట్ డివిజన్‌లోని నేరేడ్ మెట్, యాప్రాల్ ప్రాంతాలకు సంబంధించిన పెండింగ్ పనులు, కొత్తగా ప్రతిపాదించిన రోడ్లు, బాక్స్ డ్రైన్ ల వివరాలతో మంగళవారం జిహెచ్ఎంసీ కార్యాలయం లో నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి గ్రేటర్ కమిషనర్ కర్ణన్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో కొన్ని ముఖ్యమైన రోడ్లకైనా తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తో మాట్లాడి, ప్రాధాన్యత కలిగిన రోడ్లకు అనుమతులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారని, వాయుపురి కాలనీలోని అంతర్గత రోడ్లు దెబ్బతిన్న పరిస్థితిని, అక్కడ ఎక్కువగా రిటైర్డ్, సీనియర్ పౌరులు నివసిస్తున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, కాలనీ అంతర్గత రోడ్లకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, వాయుపురి కాలనీ అధ్యక్షులు జి.ఎస్. రెడ్డి, కార్యదర్శి రమేష్ కుమార్, శ్యామ్, అకారం సాయి, సాయి, తదితరులు పాల్గొన్నారు.


## ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని షాపులపై చర్యలు తప్పవు

### అల్వాల్ హైడ్రా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ బాబు




**అల్వాల్, ఫిబ్రవరి 3(నినాదం):** వ్యాపార సముదాయాల లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని. పాటించని షాపులపై కఠిన చర్యలు తప్పవని అల్వాల్ హైడ్రాస్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ బాబు అన్నారు.ఓల్డ్ అల్వాల్ లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అల్వాల్ 27 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ బాబుటీంఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వ్యాపార సముదాయంలో ఫైర్ సేఫ్టీ నెంబర్ నిబంధనలను పాటించాలని సెల్లార్లలో వస్తువులను డంపింగ్ చేయవద్దని రాయల్ ఓక్ ఫర్నిచర్ యాజమాన్యానికి వారి సిబ్బందికి స్థానికులకు అవగాహన కల్పించారు. విపత్తుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత షాప్ యాజమాన్యం పై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 3 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ ఆనందబాగ్ లోని సినిపోలీస్ వెనుక దాదాపు 10 లక్షల రూపాయల వ్యయం తో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు మంగళవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా వేసే డ్రైనేజీ లైన్ లో ప్రతి ఇంటి వారు తమ డ్రైనేజీని కలుపుకొనుటకు జిహెచ్ఎంసి వారి సహకారం తీసుకోవాలని అన్నారు. కొంతమంది ప్రాంతీయతరులు జిహెచ్ఎంసి వారిమి అని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిచేత పని చేయించుకుని డబ్బులు నష్టపోవద్దని కాలనీ వారిని కోరారు. ఆనందబాగ్ లో మరికొన్ని పనులు త్వరలో చేపట్టానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఈ నవీన్, రమేష్, కార్తీక్, శ్రీనివాస్, వీరేష్, లక్ష్మి, సుభద్ర, సూర్యకుమారి, శ్రీనివాస్, మాధవ్, నందు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నం



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కలకోట మధు (28) ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కలకోట మధు మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు గమనించి అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాకా ఇటీవల మధుకు ప్రేమ వివాహం జరిగిందని కుటుంబ కలహాల వల్లనే ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినట్లు చర్చ కొనసాగుతుంది. హుజురాబాద్ ఆసుపత్రి నుండి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ కు తరలించినట్లు తెలిసింది.

# పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ




**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియూ టీజి గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ లను కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మ ఆనందం మంగళవారం రోజున ఆవిష్కరించారు. ఇట్టి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిఆర్టియూ తెలంగాణ కొత్తపల్లి మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బూట్ల కనకయ్య, పిఆర్టియూ టీజి నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో 14 మంది ఏఐఎఫ్బి అభ్యర్థులు

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టంగూరి బుచ్చిరెడ్డి**



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి 14 మంది అభ్యర్థులను బరిలో ఉంచినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టంగూరి బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అవినీతి అంతమే మా పంతం అని ఆయన తెలిపారు. ప్రలోభాలకు లొంగకుండా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కొత్త చరిత్ర సృష్టించాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన తేజస్ అకాడమీ

**30 మంది తేజస్ విద్యార్థులు ఇండియన్ సర్వీస్ లో ఉద్యోగాలు సాధించారు.**

**ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించిన చైర్మన్ సతీష్ రావు**




**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** తేజస్ ఐఐటి నీట్ అకాడమీ చరిత్ర సృష్టించిందని 30 మంది విద్యార్థులు ఇండియన్ సర్వీస్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని కొత్తపల్లి తేజస్ అకాడమీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇండియన్ సర్వీస్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారి వివరాలు మంగళవారం వెల్లడించిన చైర్మన్ సతీష్ రావు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లా డుతూ,. ఇండియన్ నావి, ఎస్ ఎస్ ఆర్ లో 15 ఉద్యోగాలు. ఎస్ఎస్సి, జిడి, సీఐఎస్ఎఫ్ , సిఆర్పి ఎఫ్, బిఎస్ఎఫ్, ఏఆర్, ఎస్ ఎస్ బి లో 15 ఉద్యోగాలు సాధించారు. వీరు ఫిబ్రవరిలో ట్రైనింగ్ కు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. వరుస మా తేజస్ అకాడమీ నుండి కాంపి టీషన్ ఎగ్జామ్లలో కనబరిచి ఉద్యోగాలు సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి గర్ల్స్ కు డిఫెన్స్ కోచింగ్ ప్రారంభిస్తున్నామన్నారు. విధంగా ఐఐటి, జేఈఈ, నీట్ లో మా విద్యార్థులు రాంకులు సాధించాలని ఈలవ్వేట్ అనే ప్రోగ్రాం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఇది హైదరాబాదులోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ తో ఒప్పందం కుదు ర్చు కున్నామన్నారు. ఇది హైదరాబాద్ వారి ప్రోగ్రాం శ్రీ చైతన్య హైదరాబాద్ వారి ఫ్యాకల్టీతో టు షెడ్యూల్ క్లాసెస్ స్టడీ అవర్ ఎగ్జామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగా లు పొందిన విద్యార్థులు మాట్లాడారు. తేజస్ అకాడమీలో చదవడం చాలా ఆనందంగా ఉందన్నా రు. తేజస్ అకాడమీలో చదువుకున్న విద్యార్థులు తప్పకుండా ఉద్యోగం సాధిస్తారని దానికి నిదర్శనం మేమే అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను పూజిస్తా రని తెలిపారు. కాంపిటీషన్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యేలా తీర్చి దిద్దుతారని తేజస్ అకాడమీ నెంబర్ వన్ అకాడమీ అని తెలిపారు. తేజస్ అకాడమీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం



**జమ్మికుంట మున్సిపల్ బరిలో 159 మంది అభ్యర్థులు**

**మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**

**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల బరిలో వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర తో కలిసి 159 మంది బరిలో ఉన్నారని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ తెలిపారు. 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నుండి 30 మంది టిఆర్ఎస్ పార్టీ నుండి 30 మంది బిజెపి పార్టీ నుండి 30 మంది బరిలో ఉన్నారని ఆయన తెలిపారు. అలాగే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి 14 మంది జనసేన పార్టీ నుండి 12 మంది బరిలో ఉన్నారని తెలిపారు. సిపిఐ పార్టీ నుండి 12మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు 37 మంది బహుజన సమాజ్ పార్టీ నుండి నలుగురు బరిలో ఇద్దరు వ్యక్తులు రిజిస్టర్డ్ పార్టీ నుండి పోటీలో ఉన్నారని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు చింత శ్రీనివాస్ గౌడ్

**జమ్మికుంట, ఫిబ్రవరి4 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తుంది. తాజాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణలేదని, ఎమ్మెల్యే అనాలోచిత నిర్ణయాలకు విసుగు చెందామని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభివృద్ధికోసం నిధులు కేటాయించిందని, తద్వారా మున్సిపల్ ల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై జెండా ఎగరేస్తాం

**గెలుపు గులాబీ అభ్యర్థులదే..**

**బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట ఫిబ్రవరి 3 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో హుజురా బాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరేస్తామని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన రెండు మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ బీ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్, జమ్మికుంట మున్సి పాలిటీల పరిధిలో కోట్లాది రూపాయలతో గత పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేసారు. నాటి రెండు మేజర్ గ్రామపంచాయతీలు నగరపంచాయతీలుగా, మున్సి పాలిటీలుగా చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రెండు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లిచ్చామని అన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీ లు, పార్కులు, స్మశాన వాటికలు వంటి ఎన్నో అభివృద్ధి కార్య క్రమా లు తమ ప్రభుత్వం నిర్వహించిందని, మున్సిపల్ కాంప్లె క్సులను, మున్సిపల్ కార్యాలయాల భవనాలను తమ ప్రభుత్వమే నిర్మించిందని గుర్తు చేసారు.

**కాంగ్రెస్ చేసిందేమి లేదు..**

రాష్ట్రంలో రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి చేసిందేమి లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. నాటి బి ఆర్ ఎస్ అభివృద్దే తప్ప హుజురాబాద్లో, జమ్మికుంటలో ఒక్క సిసి రోడ్డయినా నిర్మించారా? అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటికూడా అమలు కాలేదని, హుజురాబాద్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ బలంగా ఉందని, 60కి 60స్థానా లను గెలిచే అవకాశం ఉంది అని రెండు మున్సిపాలిటీలు గెలుచు కుం ఓటామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. కొన్ని చోట్ల కాంగ్రెస్, బి జె పీ పార్టీలకు అభ్యర్థులు కూడా కరువయ్యారని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ వైపు బి ఆర్ ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తమ అభ్యర్థు లంతా ప్రజలతో మమేకమై పనిచేస్తారని, ప్రజా సమస్యల పరిష్కా రంకోసం కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని, గుణపాఠం చెప్పాలని అయనపిలునిచ్చారు.

# మెట్‌పల్లి ఆసుపత్రిపై కలెక్టర్ మెరుపు తనిఖీ!

**సేవల్లో లోపాలుంటే సహించేది లేదు**

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు అంశాలపై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు అవసరమైన మందులు ఎలాంటి లోటు లేకుండా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందించేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. ఈ తనిఖీలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి కో-ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పోలీసుల చొరవతో బాధితురాలికి చేరిన బంగారు ఆభరణాలు

**వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్ చేరుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. పర్సు కనిపించకపోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. అజాగ్రత్త వల్ల పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి అందజేసశారు. వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్ కు చెందిన కోలపూరి జగన్ గా గుర్తించి అతనిని సంప్రదించారు. పోలీసులు సంప్రదించగానే జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అందులో ఉన్న,తులంన్నర బంగారు రింగు మూడు బంగారు గుండ్లు750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు. బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అందజేశారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా శివపార్వతుల ఊరేగింపు

**87వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక బ్రహ్మోత్సవాలు**



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో 87వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 87వ వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా విశ్వేశ్వర స్వామిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని రథం పై అలంకరించి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ మహిళల కోలాట నృత్యాల మధ్య శివనామస్మరణతో జమ్మికుంట పట్టణం మారుమోగిపోయింది. ఎలక్షన్ల హడావుడి ఉన్నప్పటికీ భక్తులు విశ్వేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పురవీధుల గుండా వస్తున్న విశ్వేశ్వర స్వామికి భవాని భజన మండలి శివకేశవ కోలాట బృందం వారు తమ నృత్యాలతో స్వామివారికి స్వాగతం పలికారు. స్థానికులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.

# ముగిసిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం):** జమ్మికుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అత్యంత అవసరమని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా మరింత కృషి చేసి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడా పోటీల్లో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి ప్రిన్సిపల్ కేతిరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ, మంగ, అప్ప, కృష్ణవేణి, ఓం ప్రకాష్, భగత్, పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మహిళా డాక్టర్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం) :** ఇల్లంతకుంట మండల వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ బాసాని హిమజ ను ఘనంగా సన్మానించినట్లు వాసవి వనిత క్లబ్ వాసవి క్లబ్ అధ్యక్షులు కండెం వేణు వనితా క్లబ్ అధ్యక్షురాలు నూక సరిత తెలిపారు. అంతర్జాతీయ మహిళా వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ హిమజ ను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు పురుషులతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని ముఖ్యంగా వైద్యరంగంలో ఎంతో మంది మహిళలు రోగులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండా అన్వేష్ వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి గోలి శకుంతల తో పాటు వాసవి క్లబ్ సభ్యులు పూర్వ అధ్యక్షులు మంగళ ప్రవీణ్ కుమార్ మడిశెట్టి రాంబాబు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో మునిపల్లి ఫణితకు తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

**సమాజ సేవకురాలు ప్రముఖ**

**సామాజిక కార్యకర్త మునిపల్లి ఫణిత**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ**

**ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** ప్రముఖ సామాజిక కార్యకర్త సమాజ సేవకురాలు ఆపదలో ఉన్న పేదలకు సహాయం చేసే మునిపల్లి ఫణిత కాంగ్రెస్ పార్టీలో చేరిన అభినందనీయమనీ, ఆమెకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్లోని 9 వ డివిజన్ చెందిన మునిపల్లి ఫణిత వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రముఖ సామాజిక సేవకురాలు పేదలకు సహాయం చేసే మునిపల్లి ఫణిత కాంగ్రెస్ పార్టీలో చేరడం మరింత బలాన్ని వచ్చిందని తెలిపారు. ఆమె అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పానెల్ నుంచి పోటీ చేసి అత్యధిక ఓట్లను సాధించిందని గుర్తు చేశారు. ప్రజల్లోను మంచి ఆదరణ ఉందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఫణిత ప్రత్యేకంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఫణిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అత్యధిక ప్రాధాన్యతమిస్తున్నారని వారిని అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వశక్తి మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు ఓనర్లుగా చేయడం సోలార్ పవర్ ప్లాంట్ లు నిర్వహణ బాధ్యతలు అప్పగించి వారిని కోటీశ్వరులు చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో తన శక్తి యుక్తులు ఉపయోగించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని ఫణిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట ర్లు ఆకుల నర్మదా నర్సన్న పడిశెట్టి భూమయ్య నాయకులు పన్యాల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుంది

**బిజెపి బీఆర్ఎస్ రెండు కలిసి కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం గెలవకుండా కుట్ర చేస్తున్నారు**

**చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్య**

**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకానున్నారని డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం అన్నారు. మంగళ వారం రోజున హోటల్ వి పార్క్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ తో కలసి సత్యం మాట్లాడుతూ, గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించనున్నాము ఈ సందర్భంగా ముక్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించే అవకాశం ఉంది అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుండి మేము చేసిన అభివృద్ధి, సంక్షేమం, రానున్న మూడు సంవత్సరాల్లో చేయనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ప్రజలతో సమావేశం కావడానికి నిర్ణయించు కున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఈ జిల్లాకు సంబంధించినటువంటి అందరూ శాసనసభ్యులు కార్పొరేషన్ చైర్మన్లు లైబ్రరీ చైర్మన్లు మార్కెట్ చైర్మన్ లు వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ కూడా హాజరు కాబోతున్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నాం. ఏ సర్వే చూసినా జిల్లా ప్రజలు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానుంది. రాష్ట్రంలో కూడా ఇదే విజయ పరంపర కొనసాగుతుంది. 2023 శాసనసభ ఎన్నికల అప్పుడు ఆనాడు బిఆర్ఎస్ ను గద్దెదింపి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టిన నాటినుండి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొనసాగుతుంది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సున్నా కు పరిమితమయ్యింది, 2023 ఎన్నికల అప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు ప్రతిపక్ష పాత్ర వశించలేనటువంటి అసమర్ధ స్థితిలో బిఆర్ఎస్ నాయకత్వం ఉంది, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేము పెద్ద ఎత్తున విజయం సాధించాము మేము గెలిచామని సర్వేలన్నీ మాకుఅనుకూలంగా ఉన్నాయని మైండ్ గేమ్ ఆడిన న హరీష్ రావు విఫలమయ్యారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం అన్నారు. అందరికి మాయొక్క విజ్ఞప్తి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు, ఆశించడం తప్పు కాదు నాయకత్వం కోరుకోవడం, పోటీ చేయాలనుకోవడం తప్పు కాదు కానీ పార్టీ ఒకసారి అభ్యర్థులను నిర్ణయించిన తర్వాత ఎవరైనా ఇండిపెండెంట్ ఉంటే వారందరూ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎవరికైతే అధికారికంగా బీఫామ్ ఇస్తుందో వాళ్లందరికీ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము, ఈ మూడు సంవత్సరలతో పాటు మరో ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఉండబోతుంది అన్నారు. ఈ విలేకరుల సమావేశం లోసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, బాబుల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆహారకల్తీని కట్టడి చేసేలా తనిఖీలు నిర్వహించాలి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు

### కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ఆహార కల్తీని కట్టడి చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆహార తనిఖీ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆహార తనిఖీ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, వైద్య, విద్యా, పంచాయతి రాజ్, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆహార భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, వసతి గృహాలు, హోటళ్లు, భోజనశాలలు తదితర ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఎక్కడా కల్తీ ఆహారం విక్రయించ బడకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తనిఖీల సందర్భంగా తీసిన ఫోటోలను జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూప్‌లో తప్పనిసరిగా పోస్ట్ చేయాలని, తద్వారా పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నమూనాలు సేకరించి పరీక్షించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మెనూ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిపిఓ శ్రీలత, మహదేవపూర్ సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 8న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. మంగళవారం కొడవటంచ ఆలయాన్ని సీఎం సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కొడవటంచ ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులు, హెలిప్యాడ్ రోడ్డు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణ స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూం పరిశీలన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ క్రీడా మైదానంలోని మినీ ఫంక్షన్ హాల్‌ను, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్ల కోసం గదులను కలెక్టర్ పరిశీలించారు. అంబేద్కర్ స్టేడియంలో టెంట్లు ఏర్పాటు చేసి, వార్డు వారిగా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రి సమగ్రంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచేందుకు స్టేడియంలోని గదులలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్‌లో గాలి, వెలుతురు లేకుండా కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం మినీ ఫంక్షన్ హాల్‌లో వార్డు వారిగా కౌంటర్లు ఏర్పాటు చేసి, బ్యారికేడింగ్ చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విద్యుత్ సరఫరా, టెంట్ల ఏర్పాటు చేయడంతో పాటు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరంలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**కోదాడ, ఫిబ్రవరి 3(నినాదం):** లక్కవరం గ్రామంలో మంగళవారం విద్యుత్ సమస్యలను అధికారులు పరిష్కరించారు. గ్రామంలో సమస్యలను సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో అధికారులు స్పందించి గ్రామంలో నూతన ఇండ్లకు విద్యుత్తు లైన్లో లాగడంతో పాటు, లూస్ ఫాల్స్ కొత్త వైరు ఎస్టిమేట్ వేయించారు. అంతేకాకుండా విద్యుత్ తీగలకు అనుకుంటున్న చెట్ల కొమ్మలను తొలగించారు. కార్యక్రమంలో ఏఈ సీతారాం పాల్గొన్నారు.

# మనం చేసిన అభివృద్ధే మనల్ని గెలిపిస్తుంది

## మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 (నినాదం):** పదేళ్లలో మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అభివృద్ధి చేసే మనకు ప్రజలు ఓట్లు వేస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్ల మోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల బరిలో నిలవనున్న 42 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు పార్టీ అధికారికంగా బి-ఫారాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులే మనల్ని గెలిపిస్తాయని, ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటూ విజయం దిశగా అడుగులు వేయండి,అని ఆయన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. మనం చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తోంది. ప్రతి గల్లీలోనూ, ప్రతి వార్డులోనూ మనం వేసిన రోడ్లు, చేసిన పనులే మన తరపున సాక్ష్యం చెబుతాయి. 42 వార్డుల్లోనూ పార్టీ పటిష్టంగా ఉందని, విజయం మనదేనని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభిమోజు నాగార్జున చారి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, నల్లమోతు సిద్దార్థ, దుర్గంపూడి నారాయణరెడ్డి, హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్ చౌగాని బిక్షం గౌడ్, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, అశోక్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్, బంటు శ్రీనివాస్, పోకల రాజు, జొన్నలగడ్డ రంగారెడ్డి, చిర్ర మల్లయ్య, సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపు కరువు

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మేడారం జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వేసిన రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు . రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డు కిరువైపులా మట్టి (షోల్డర్ )పనులు పూర్తిగా చేయలేదని, రోడ్డు ఎత్తుగా ఉండడం, ప్రక్క భాగాలు లోతుగా గుంతలతో ఉండడం వల్ల మేడారం జాతరకు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ కేశకపూర్ పెగడపల్లి మధ్య రోడ్ దిగి ఎక్కుతున్న క్రమంలో అదుపుతప్పి బోల్తాపడగా ఇద్దరు తల్లి కూతుర్లు అక్కడికక్కడే మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఘటన మరువక ముందే సోమవారం మళ్లీ యమన్ పెల్లి నిమ్మగూడెం మధ్యలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడడం జరిగిందన్నారు, ఇలా తరచుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి త్వరిత గతిన పనులు పూర్తి చేయించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కనపడుతుందన్నారు, ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా అని మండిపడ్డారు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,ఇప్పటికైనా నిర్లక్షాన్ని వీడి వెంటనే రోడ్డుకిరువైపుల మట్టిపోయించి ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి






## గ్రామ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 3(నినాదం):** బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని గ్రామ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి అన్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2,4 వాలంటీర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన శీతాకాల శిబిరం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వాలంటీర్లు సాంస్కృతిక కార్యక్రమాలు, మట్టి పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, మద్యం, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన వంటి అంశాలపై నాటక ప్రదర్శనలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల ప్రదర్శనలు సమాజంలో మార్పుకు దోహదపడేలా ఉన్నాయని, ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలన, మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలనే సందేశాన్ని స్పష్టంగా ప్రజలకు చేరవేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో ఓటును ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ప్రదర్శించిన స్కిట్ ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. అనంతరం మట్టి పంటలు బాగా పెరగడానికి, నీటిని నిల్వ చేసుకోవడానికి, పోషకాలను అందించడానికి, పర్యావరణాన్ని సమతుల్యంలో ఉంచడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఏదుల, సింగాయపల్లి అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దామ్ సింగ్, డాక్టర్ రాఘవేంద్ర, వెంకటస్వామి, గ్రామ ఇంచార్జీ రమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ



**మహాముత్తారం, ఫిబ్రవరి 03(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ -టీజీ కాలమానిని అధికారులు ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ శ్రీనివాస్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిశాంత్ , మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, జయశంకర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆలోతు ప్రతాప్ డీఆర్పీ లు బానోత్ రాజు నాయక్, నల్లగొండ సురేష్, రాజబాబు, సీహెచ్ శర్మ,, రామ్ సింగ్ ,జ్యోతి, హారిక, సదవలయ్య లతో పాటు ఆయా మండలాలకు సంబంధించిన తెలుగు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి





## కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలోని 2 బీహెచ్‌కే గృహ సముదాయాల్లో లబ్దిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ (పీఆర్), రోడ్లు భవనాలు, గిరిజన ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యుత్తు శాఖల అధికారులతో మౌలిక సదుపాయాలు కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 బీహెచ్‌కే కాలనీల్లో అంతర్గత రహదారులు, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని, సమస్యలు ఉన్న చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ శ్వేత, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 08న జరుగనున్న సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి సంకీర్త్ తో కలిసి చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమికి సేవ చేయడమే తమ ట్రస్టు లక్ష్యం

**చింతపల్లి, ఫిబ్రవరి 3 (నినాదం):** తాను పుట్టిన గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా తాను నెలకొల్పిన రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు చేయ డానికి కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ యాచారపు శివ తెలిపారు. మండలంలోని వింజమూరు గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రత్యేకంగా ప్రతి ఒక్కరికి త్రాగు నీటిని అందించడానికి త్వరలో బోరు బావిని వేయించి , త్రాగు నీటిని అందించడానికి కృషి చేస్తానని అన్నారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ప్రజలు, పేద విద్యార్థులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించడంతోపాటు మండలంలోని వెనుకబడిన గ్రామాల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని ఆయన అన్నారు.



# గ్రామపంచాయతీలో ఫిర్యాదుల బాక్స్



**మహదేవపూర్ ఫిబ్రవరి 3, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఏల్పుల సరిత సమస్యలపై ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ లోని ఫిర్యాదు బాక్సు లో లిఖితపూర్వకంగా వేయాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా గ్రామ సమస్యలను వైరల్ కాకుండా సమస్యల పరిష్కారానికి తాను కృషి చేయడానికి ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేశామని, ప్రతి సోమవారం ఫిర్యాదు బాక్స్ ను తెరిచి అందులో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు శ్రీజ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్



**చింతపల్లి, ఫిబ్రవరి 3 ( నినాదం):** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ, సాయిబాబా కాలనీ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని, అదే సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు వనం పద్మావతి, గోవిందు అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర ఉండి ఆదాయం రూ.2లక్షల 41 వేలు

**కమలాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం):** గతనెల 28 నుండి మూడు రోజుల పాటు కమలాపూర్ లో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలోని ఉండిలలో భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో లెక్కించారు. జాతరలోని ఉండిలలో రూ 2 లక్షల 41 వేలు,ఆదాయం,8 గ్రాముల వెండి వచ్చినట్లుగా దేవాదాయశాఖ అధికారి వెంకట్రావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీ చైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్దే నా లక్ష్యం



**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం):** గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గోపతి లలిత అన్నారు. రాబోతున్న వేసవికాలం దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి నివారించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సర్పంచ్ లలితమ్మ ఆదేశాల మేరకు 1వ వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్ గ్రామంలోని ప్రధాన రహదారి ప్రకారం నీటి పైపులైన్లు మరమ్మతులు చేయించారు. ప్రణాళిక బద్ధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నానని సర్పంచ్ తెలిపారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రీజనల్ స్థాయి పోటీల్లో నోబెల్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 3(నినాదం):** ప్రముఖ దినపత్రిక నిర్వహించిన ప్రతిభాపాటవాలు రీజనల్ స్థాయి పోటీలో నోబెల్ స్కూల్ విద్యార్థులకు మూడు ప్రథమ బహుమతులు గెలుసుకున్నారు.వ్యాసరచన పోటీలలో సిహెచ్.అన్విత 8వ తరగతి,చిత్రలేఖనం పోటీలో సిహెచ్ సాయి మానస్విక 10వ తరగతి, ఉపన్యాస పోటీలో పి.రక్షిత్ 9వ తరగతి విద్యార్థులు ఈ పోటీలలో మూడు ప్రథమ బహుమతులను గెలుచుకోవడం జరిగిందని నోబెల్ హై స్కూల్ కరెస్పాండెంట్ డా.మోహన్ రాజ, హెచ్ఎం ప్రణీత,ఉపాధ్యాయులు షబానా,శ్రీలత,షబానా లు విద్యార్థులను అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి కన్నుమూత



**మంథని ఫిబ్రవరి 3 (నినాదం):** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి (80) కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజు ఉదయం తుది శ్వాస విడిచారు.రామ్ రెడ్డి మండల స్థాయి నుంచి అనేక ఉన్నతమైన పదవులు అధిరోహించి 1994బి1999 లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది మంథని ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారు. ఆయన కు ఇద్దరు కుమారులు ఒకరు రాజకీయాల్లో,మరొకరు ఉద్యోగరీత్యా విదేశాల్లో స్థిరపడ్డారు. అకాల మరణం పట్ల ఆయన స్వగ్రామం ముత్తారం మండలం ఖమ్మంపల్లి,మంథని గ్రామ ప్రజలు,అభిమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మంపల్లిలో బుధవారం రోజు సాయంత్రం వారి స్వగృహంలో దహన సంస్కారాలు జరుగుతాయని సమాచారం.

## మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఫిబ్రవరి 3 (నినాదం):** మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థులనుద్దేశించి కోరారు. మంగళవారం రాజగృహలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు అనేక రకాలుగా దగా పడ్డారని, మార్పు పేరుతో రాష్ట్రాన్ని అదోగతి పాలుచేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా మున్సిపాలిటీ అభివృద్ధిని రెండేళ్ల కాలంగా నిర్లక్ష్యం వహిస్తూ శిలాఫలకాలకే పరిమితమయ్యాడని విమర్శించారు. మంథని మున్సిపల్ ను అధికారంలోకి వచ్చాక చెరబట్టడమే కాకుండా గతంలో తమను గెలిపిస్తే చేస్తామని ప్రకటించిన ఏ ఒక్క పనీ పూర్తిచేయలేకపోయారనీ ఆరోపించారు. మంథని మున్సిపల్ పీఠంపై బీఆరెస్ జెండా ఎగిరితేనే అభివృద్ధి సాధ్యమని మంథని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆ విశ్వాసాన్ని ఓటుగా మార్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, 13 వార్డుల అభ్యర్థులతో పాటు ఆయా వార్డుల ఇంచార్జులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్వశక్తి మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మరింత పెంచాలి**

**బ్యాంకర్లతో డీ.సీ.సీ.డీ.ఎల్.ఆర్.సి సమావేశం**



**పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 03 (నినాదం):** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు.వి హబ్ త్వరలో అందుబాటులో వస్తుందని,మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు.2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని,వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు.

ఎం.ఎస్.ఎం.ఈ లకు.2025-26 లో 1215 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు.మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు.యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్లు,స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు. చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని,మరో 37 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు పార్టీ బిఫామ్స్ అందజేత

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 03(నినాదం):** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 60డివిజన్ల అభ్యర్థులను ఫైనల్ చేస్తూ మంగళవారం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పార్టీ బిఫార్మ్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీలోని ఏడు డివిజన్ల అభ్యర్థులను ఖరారు చేస్తూ ఇచ్చిన బిఫార్మ్ ని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ నేతృత్వంలో స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాండిడేట్స్ కి అందజేశారు. 14వ డివిజన్ బదావత్ శంకర్ నాయక్, 15వ డివిజన్ బత్తిని స్వరూపా శ్రీనివాస్ గౌడ్, 16వ డివిజన్ గద్దం భాగ్యలక్ష్మి తిరుపతి, 17వ డివిజన్ అనుము స్వరూపా రాములు, 18వ డివిజన్ దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ మారెల్లి సుశీలా రాజిరెడ్డి, 20వ డివిజన్ బండ రమేష్ రెడ్డిలకు పూజ అనంతరం పార్టీ బి ఫార్మ్ అందజేశారు.అందరి సహకారం సమన్వయంతో గెలుపు పొందాలని ఆకాంక్షించారు. ఏడు డివిజన్లలో అధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీ గిఫ్ట్ గా ఇవ్వాలని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ బాధ్యులు మోతుకు అవినాష్ ఉన్నారు.



## పట్టణ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి చే యడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపు నిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలోని 2వ, 3వ వార్డులలో ఆయన మంగళవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ, సుల్తానా బాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ ప ట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును 8 కో ట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4కోట్ల తో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తా మని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తా మని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెం ట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపా రు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపే దలను ఆదుకున్నామని తెలిపారు. గత బిఆర్ఎ స్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### నామినేషన్ ఉపసంహరణ

## నేపథ్యంలో పటిష్ట బందోబస్తు

### -పరిశీలించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి (నినాదం):** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈరోజు నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ జరుగు తున్న దృష్ట్యా, ఈరోజు జిల్లా ఎస్పీ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ సెంట ర్‌ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును పర్యవే క్షించారు. నామినేషన్ ఉపసంహ రణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికా రులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం కప్-2025 క్రీడలు నేటి నుంచి ప్రారంభం

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03.(నినాదం):** సీఎం కప్2025లో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఫిబ్రవరి 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించ నున్నట్లు చెప్పారు.ఈ పోటీలు నిర్మల్‌లోని న్యూ కలెక్టరేట్ రోడ్ సమీప వాసవి వరల్డ్ స్కూల్ పక్కన ఉన్న మైదానంలో జరుగుతాయని పేర్కొన్నారు. అయితే అథ్లెటిక్స్ పోటీలు మాత్రం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తారని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఫిబ్రవరి 4న ఉదయం 8 గంటలకు వాసవి వరల్డ్ స్కూల్ మైదానంలో హాజరు కావాలని సూచించారు. టీమ్ గేమ్స్‌లో మండల స్థాయిలో ఎంపికైన జట్లు, వ్యక్తిగత క్రీడల్లో ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. మిగతా క్రీడలను నేరుగా జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామన్నారు.

## సూక్ష్మ పరిశీలకులు విధులపై పూర్తి అవగాహనతో పని చేయాలి

### -జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్




**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03.(నినాదం):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికులకు నష్టం

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 03(నినాదం):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడ్స్ తో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, కోడులను వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని జీఎం ఆఫీసులో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తో నిర్వహించిన గేట్ మీటింగ్ లో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడ్స్ తో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, కోడులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేట్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను తీసుకువస్తుందని అన్నారు. కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు సదానందం,కుమారస్వామి,కొండ సంజీవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు భాష పై పట్టు సాధించాలి




**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 3 (నినాదం):** తెలుగు భాష పై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ ఆర్ శాస్త్రి అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు తెలుగు భాష పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు తెలుగు వారసత్వంగా అందాలని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు భాషకు ఒక ప్రత్యేక స్థానం ఉందని 2008 సంవత్సరంలో తెలుగు భాష ప్రాచీన భాషగా గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీ వాణి తెలుగు విభాగ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కార్పొరేషన్‌పై బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

**నల్గొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 (నినాదం ) :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పై బి ఆర్ఎస్ జండా ఎగరబోతుందని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం కేబీఆర్ క్యాంపు కార్యాల యంలో... నల్లగొండ నగర పాలక సంస్థ కార్పొరేటర్.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 48 డివిజన్లకుగాను ఒక డివిజన్ సిపిఎం పార్టీకి ఫోను మిగతా 47 డివిజన్‌లలో... యువకులకు కొత్త వారికి.. పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి.. అధిక ప్రాధాన్య మివ్వడం.. జరిగిందని ఈ అవకా శాన్ని వినియోగించుకొని.. అభ్యర్థు లందరూ ప్రజలతో మమేకమై... ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కోరారు... నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉందని.. నల్లగొండకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం.. చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాల ను ప్రజలకు వివరించి.. ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్ మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్,లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



### నేడు మిర్యాలగూడకు

## సీఎం రేవంత్ రెడ్డి రాక

### -1000 మంది పోలీసులతోభారీ బందోబస్తు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నినాదం):** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఈనెల 4 న నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రానున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. మంగళవారం సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు పరిశీలించారు. హెలిప్యాడ్, ప్రధాన వేదిక, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా చేసే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల స్థలం, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, తాగునీరు,బ్యారికేడింగ్, తదితర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సభకు భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. వెయ్యి మంది పోలీసులతో సభా ప్రాంగణం గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, ఆరుగురు డిఎస్పీలు, 40 మంది సీఐలు, 100 మంది ఎస్ఐలు, 900 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు పర్యవేక్షణ నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఎస్ పి రాజశేఖర్ రాజు,జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

**కాగజ్‌నగర్ ఫిబ్రవరి 3 (నినాదం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భరోసా కల్పించేందుకు శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళవారం జిల్లా ఎస్పీ నితికా పంత్ నేతృత్వంలో కాగజ్‌నగర్ పట్టణంలో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ కవాతులో ఎస్పీ తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ ప్రశాంతమైన మున్సిపల్ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

## కౌజు పిట్టల పెంపకంతో మహిళా సంఘాలు ఆర్థికంగా రాణించాలి

**దమ్మపేట, ఫిబ్రవరి 3 (నినాదం):** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పశు సంవర్ధక శాఖ ఏడి అమయ్ కుమా ర్‌తో కలిసి కూడా మంగళవారం పరిశీలించారు. గుడ్ల ఉత్పత్తి, గుడ్లను పొదిగించడం, పిల్లల పెంప కం వంటి ప్రక్రియలను యూనిట్ నిర్వాహకులు కలెక్టర్ కు వివరిం చారు. రాబోయే రోజుల్లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు అవసర మైన మౌలిక సదుపాయాలు, యం త్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నాబార్డ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూడాలని స్థానిక ఏపీఎం ను ఆదేశించారు. అనంతరం లింగాలపల్లి గ్రామంలో గిరిజన యువ రైతు చాపా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొర్రమీను చేపల పెంపకం యూని ట్‌ను కూడా పరిశీలించారు. యువ రైతు బాలకృష్ణ రసాయన ఎరువులు లేదా క్రిమి సంహారక మందులు వినియోగించకుండా, ఘన, ద్రవ జీవామృతం వంటి సహజ పద్ధతుల ద్వారా మంచి దిగుబడి సాధిస్తున్న యువ రైతును అభినందించారు. అలాగే సెర్ప్ ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం చేపట్టే విధంగా రైతుకు ప్రోత్సాహం అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో అమలవుతున్న ఈ సేంద్రియ వ్యవసాయం, పశుపక్షి పెంపకం, మత్స్య సాగు కార్యక్రమాలు రైతులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామీణ యువతకు స్థిర ఆదాయ మార్గాలను కల్పిస్తున్నాయని అన్నారు. పర్యా వరణ పరిరక్షణతో పాటు ఆర్థికా భివృద్ధిని సాధించే ఈ విధానాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, గ్రామ సమాఖ్య సభ్యు లు, స్థానిక సర్పంచులు, మహిళలు, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### పలువురిని పరామర్శించిన

## నియోజకవర్గ ఇన్చార్జి కుచాడి శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03.(నినాదం):** నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు మంగళవారం ఆదిత్య హాస్పిటల్ లో కాంగ్రెస్ నాయకులు జియా గుండె సమస్యతో బాధపడుతున్న మరియు వందన జనరల్ సర్జికల్ క్రిటికల్ హాస్పిటల్ 9వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ కుమారుడు అపెండెక్స్ ఆపరేషన్ తో చికిత్స పొందిన సమస్యలను తెలుసుకుని వారికి పరామర్శించిన నిర్మల్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీహరి రావు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు మాజార్ ఖాన్, శబాకలీం, కొట్టే శేఖర్, అతిక్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈటెల శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సాయి , కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# అగల్ డ్యూటీ... ఎనీ ఆపదలో ఆన్ డ్యూటీ



## నిస్వార్థ సేవకుడు రాజు... జనం గుండెల్లో రారాజు

## 34వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల ముందుకు

### ప్రచారంలో అడుగడుగునా నీరాజనాలు

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం ఆయన సొంతం. ప్రజా క్షేమమే ఊపిరిగా వారి శ్రేయస్సు కోసం పోరాటమే ఆయన ధ్యేయం. అనుకున్నది చేస్తాడు చేసేదే చెప్తాడు. నీతి, నిజాయితీ విలువలున్న నేత. నిజమైన పేదలకు కష్టమొస్తే నేనున్నానంటూ భరోసానిచ్చే మనసున్న వ్యక్తి, జన హృదయ నేత, ఎప్పుడూ ప్రజలతో మమేకమై వారి మంచికోసం పరితపించే నాయకుడు, అను నిత్యం ప్రజల్లో ఉంటూ నిస్వార్థంగా సేవ చేసేందుకు ముందుకొచ్చాడు. మంచిర్యాల కార్పొరేషన్ 34వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి అగల్ డ్యూటీ రాజుపై నినాదం ప్రత్యేక పోత్సాహక కథనం.

-మంచిర్యాల, ఫిబ్రవరి 3(నినాదం)



**కేసులైనా బెదరలే...అభివృద్ధిని విడువలే**

అగల్ డ్యూటీ రాజు గతంలో నస్పూర్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ గా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందాడు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించి ఆదర్శంగా నిలిపారు. వార్డు అభివృద్ధి కోసం సింగరేణి స్థలం కావాలని కొట్లాడంతో అతనిపై సింగరేణి అధికారులు కేసులు నమోదు చేశారు. కేసులను లెక్క చేయకుండా ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి సింగరేణి స్థలంలో ప్రజల కోసం ఓపెన్ జిమ్, పార్క్ ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నస్పూర్ మంచిర్యాల కార్పొరేషన్ లో విలీనంకావడంతో మంచిర్యాల కార్పొరేషన్ 34 వార్డు కాంగ్రెస్ పార్టీ తరుపున కార్పొరేటర్ గా ఎన్నికల్లో నిలిచాడు. ప్రచారంలో ప్రజలు అడుగడుగనా ఘన స్వాగతం పలుకుతూ నీరాజనాలు పలుకుతున్నారు.

**ఇళ్లపట్టాలు ఇప్పించడం ప్రధాన ఎజెండా.....**

సింగరేణి స్థలాల్లో నివాసం ఉన్న వారికి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని మంచిర్యాల కార్పొరేషన్ 34 డివిజన్ అభ్యర్థి అగల్ డ్యూటీ రాజు పేర్కొన్నారు. అంతేకాక సింగరేణి ఖాళీ స్థలంలో కార్మికుల కార్ పార్కింగ్ కోసం ఖాళీ స్థలంలో షెడ్లు ఏర్పాటు, సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు, రోడ్లు, డ్రైనేజీ మౌళిక వసతులు కల్పిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

**మీ వాడిగా దీవించండి, కార్పోరేటర్ గా ఆశీర్వదించండి**

బిఅగల్ డ్యూటీ రాజు 34 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి .. గతంలో నస్పూర్ మున్సిపాలిటీ 23 వార్డు కౌన్సిలర్ గా పని చేశాను. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దాను. మళ్ళీ ఇప్పుడు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 34 వ వార్డు కార్పొరేటర్ ప్రజల ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి గెలించాలని కోరుతున్న. మరోసారి ఆశీర్వదిస్తే 34వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# 'లంకరాజు'కే సొసైటీ పట్టం

**'పోలిన'కే ఎమ్మెల్యే తెల్లం ఆశీస్సులు**

**అన్నివిధాల సమర్థుడు అంటున్న రైతులు**

**మెజారిటీ నాయకుల మద్దతు ఆయనకే**



ఏజెన్సీ ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం (నినాదం) : భద్రాచలం నియోజకవర్గంలో కీలకమైన చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసీఎస్) చైర్మన్ పదవి కాంగ్రెస్ నాయకుడు పోలిన లంకరాజుని వరించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన తెల్లం వెంకట్రావు విజయం సాధించడంలో కొటేరు శ్రీనివాసరెడ్డి, పోలిన లంకరాజు, టిడిపి నాయకుడు, పూర్వపు రైతుక్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు కీలకపాత్ర పోషించారనేది అందరికి తెలిసిందే. తదనంతరం ఎమ్మెల్యే వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వెంటే లంకరాజు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ మారనప్పటికీ కొటేరు శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేకి కుడిభుజంగా వ్యవహరిస్తున్నారు ఆయన అధికారికంగా కాంగ్రెస్‌లో చేరి ఉంటే నామినేటెడ్ పోస్టుగా మారిన సొసైటీ చైర్మన్ రేసులో కొటేరు శ్రీనివాసరెడ్డి ముందు వరుసలో ఉండేవారు అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఎందుకంటే ఎమ్మెల్యే వెంకట్రావు శ్రీనివాసరెడ్డుకి పెద్దపీట వేస్తారనేది తెలిసిందే. ప్రస్తుతం కొత్తపల్లి రామాంజనేయులు కూడా ఎమ్మెల్యే తెల్లంకి అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. కొటేరు, కొత్తపల్లి ఈ ఇద్దరి సపోర్టుతోపాటు చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో కీలకనేతగా ఎదిగిన ఎమ్మెల్యే అనుచరుడు చీమలమర్రి మురళీకృష్ణ మద్దతు కూడా పోలిన లంకరాజుకే ఉంది. దానికితోడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుడిభుజం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ కూడా లంకరాజు విషయంలో సానుకూలంగానే ఉన్నట్లు సమాచారం. అయితే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గం నాయకులు ఈ నామినేటెడ్ పోస్టు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ లోకల్ ఎమ్మెల్యే సిఫార్సు మేరకు పోలిన లంకరాజుకే సొసైటీ చైర్మన్ దక్కే చాన్స్ మెండుగా కనిపిస్తోంది. సొసైటీకి గతంలో మాదిరిగా ఎన్నికలు జరిగినా కూడా చైర్మన్ అభ్యర్థిగా ఈసారి లంకరాజునే నిలిపే ఆలోచనలో ఎమ్మెల్యే వర్గం ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం పిఏసీఎస్‌లకు ఎన్నికలు రద్దు చేసి నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి ఉత్తర్వులు జారీ చేయడంతో చర్లలో పోలిన లంకరాజుకి అవకాశం అందివచ్చినట్లైంది. చర్లలో ఎమ్మెల్యే వర్గానిదే రాజకీయ ఆధిపత్యమని చెప్పక తప్పదు. ఎందుకంటే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో చీమలమర్రి మురళీకృష్ణ, కొటేరు శ్రీనివాసరెడ్డి, పోలిన లంకరాజు, పోట్రు బ్రహ్మానందరెడ్డి, ఇర్పా వసంత్ (పాండవ దళం) నాయకత్వంలో పది గ్రామపంచాయతీలు గెలుపొందారు. అదే ఊపుతో వచ్చే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా విజయం కోసం ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు కూడా సాధ్యమైన మేరకు తన అనుచరులకు నామినేటెడ్ పోస్టులు, పార్టీలో కీలక పదవులు ఇప్పించుకొనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వర్గం నాయకుడైన పోలిన లంకరాజుకే చర్ల సొసైటీ చైర్మన్ అవకాశం లభిస్తుందని అందరు భావిస్తున్నారు.

# టియుడబ్ల్యూజే మీడియా డైరీని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం తన కార్యాలయంలో డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర వహిస్తుందని సమాజ హితానికి జర్నలిస్టులు నిబద్ధతొ పనిచేయాలని సూచించారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీడియాకు సహకరిస్తుందని, శాంతి భద్రత పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరమని అన్నారు. మంచి సమాచారంతో మీడియా డైరీని ముద్రించిన టియుడబ్ల్యూజే నాయకులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఊరడి రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలిగేటి శ్రీనివాస్,కంకణాల రఘు,రేగుల నర్సింగం జి కేశవరెడ్డి,ఎండీ మోసిన్

# విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

**వినూత్నంగా ఆవిష్కరించాలి**

**: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం) :** విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు.



అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు. కరీంనగర్ జిల్లాలో 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్య-పరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్





గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియా తో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.


# దరుంధర్-2 టీజర్ విడుదల




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. 'ధురంధర్:ది రివెంజ్' పేరుతో మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది కొత్త భారతదేశం.. సరిహద్దులు దాటి చొచ్చు కువచ్చి దెబ్బకొట్టి తీరుతుంది' అని రణ్‌వీర్ సింగ్ రివెంజ్ డైలాగుతో అదరగొట్టారు.

# శరవేగంగా వారణాసి మూవీ షూటింగ్

**రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు**




బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించను న్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు-ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే టైంలో ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.

# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు : మాధవన్



ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధ వన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచే వారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలి పారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు. 'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

# నిజాయితీకి నిలువుటద్దం పారిశుద్ధ్య కార్మికురాలు పద్మ

**నిజాయితీకి మెచ్చి గొలుసుతో సత్కరించిన తలైవా**

నిజాయితీకి రోజులు లేవని అనే వారికి ఈ ఘటన ఒక మంచి ఉదాహరణ. నిజానికి మీలో ఎవరికైనా 45 తులాల బంగారు గొలుసు రోడ్డుపై దొరికితే ఏం చేస్తారు.. ఎవరు మనల్ని చూడటం లేదుగా అని చూసి, ఆ గొలుసును తీసుకొని జేబులో వేసుకుంటామా లేదా. కానీ ఈవిడ మాత్రం అలా చేయలేదు. తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన తన నిజాయతీని చాటుకుంది ఒక పారిశుద్ధ్య కార్మికురాలు. నిజాయితీకి ఉండే పవర్ ఎలాంటిది అంటే..



ఈ విషయం సూపర్ స్టార్ రజనీకాంత్ దృష్టికి వెళ్లింది. అసలు ఏం జరిగిందంటే.. చెన్నై మహానగర పాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) అనే మహిళకు ఇటీవల రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారం దొరికింది. వాస్తవానికి ఆమె తనకు దొరికిన ఆ బంగారంపై ఎలాంటి ఆశపడలేదు. నిజాయితీగా తనకు దొరికిన ఆ 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించింది. ఈ క్రమంలో పలువురు స్థానికులు ఆమెను అభినందించారు. తాజాగా విషయం తెలుసుకొని సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి, ఆమెను సన్మానించారు. అనంతరం ఆమెకు సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక బంగారపు గొలుసును గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే భారత తపాలా శాఖ కూడా పద్మ నిజాయితీకి మెచ్చి అరుదైన గౌరవాన్ని అందించింది. ఇటీవల ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును భారత తపాలా శాఖ రిలీజ్ విడుదల చేసింది.

# పిఆర్‌పై పెద్దగా ఆధారపడను

## రకుల్ ప్రీత్ సింగ్



బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై, కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు. 'పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదని అన్నారు. ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787